జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

రంగారెడ్డి మంగళవారం 24 జూన్ 2025 సంపుటి : 15 సంచిక : 263 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## ఉగ్ర మూకలకు వణుకు పుట్టించడంలో ఆపరేషన్ సిందూర్ సక్సెస్

- సైన్యం చేపట్టిన ఆపరేషన్ అన్ని లక్ష్యాలనూ సాధించింది
- ఇది వికసిత్ భారత్ దార్శనికతకు ఓ కర్మగ్రంథంగా మారుతుంది
- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



## ఇరాన్ ఎఫెక్ట్.. భారత్‌కు గ్యాస్ సిలిండర్ టెన్షన్!

- దేశీయ అవసరాలకు మన వద్ద 15-16 రోజుల వరకే రిజర్వ్‌లు ఉన్నట్టు సమాచారం.
- హర్మూజ్ జల సంధి మూత పడితే భారత్‌కు ఎల్పీజీ స్ట్రోక్ తగిలే ప్రమాదం
- వంట గ్యాస్ సరఫరాకు ఆటంకం కలిగే అవకాశముంది.
- దేశంలో 60 శాతం గ్యాస్ దిగుమతుల ద్వారానే వస్తోంది.



## రెండేళ్లుగా 'పహల్గామ్' ముష్కరులు యాక్టివ్?

- భారత భద్రతా దళాలపై జరిగిన మూడు ప్రధాన దాడులలో పాల్గొన్నారనే అనుమానాలు
- పహల్గామ్ దాడి వెనుక ఉన్న ఉగ్రవాదుల జాడను భద్రతా సంస్థలు సేకరించాయి.
- 2023 ప్రారంభం నుండి జమ్ముకశ్మీర్ అంతటా తమ కార్యకలాపాలు

## డబుల్ ఇంజిన్ సర్కారు ఎలా ఉంటుందో

# చూపించాం

- ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు
- స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047ను లక్ష్యంగా పెట్టుకున్నాం
- మూడు పార్టీలు కలిసి అధికారంలో ఉన్నా ఎలాంటి సమస్య రాలేదు
- ఎన్ని ఇబ్బందులు ఉన్నా చెప్పిన మాట నిలబెట్టుకుంటాం
- సుపరిపాలన అందించేందుకు అధికారులు కూడా కలిసి రావాలి
- వైకాపా ప్రభుత్వ విధానాలతో పెట్టుబడిదారుల్లో నమ్మకం పోయింది



**అమరావతి**

డబుల్ ఇంజిన్ సర్కారు అధికారంలో ఉంటే ఎలా ఉంటుందో చూపించామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047ను లక్ష్యంగా పెట్టుకున్నామన్న ఆయన.. అన్నీ చేసేశామని చెప్పట్లేదని, ఊహించిన దానికంటే ఎక్కువే చేశామని తెలిపారు. ఏడాది పాలన సందర్భంగా అమరావతిలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం పదవి తనకు కొత్తకాదని.. నాలుగుసార్లు సీఎం అయినట్లు గుర్తు చేశారు. ప్రతిసారీ సమర్థంగా పరిపాలించి సుపరిపాలన అందించానన్నారు. "మూడు పార్టీలు కలిసి అధికారంలో ఉన్నా ఎలాంటి సమస్య రాలేదు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా చెప్పిన మాట నిలబెట్టుకుంటాం. సుపరిపాలన అందించేందుకు అధికారులు కూడా కలిసి రావాలి. వైకాపా ప్రభుత్వ విధానాలతో పెట్టుబడిదారుల్లో నమ్మకం పోయింది. మూడు రాజధానుల నమూనాతో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడింది. మూడు ముక్కలాటతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. - మిగతా3లో



## కూటమి ప్రభుత్వం రాకుంటే

# ఏపీ ఏమయ్యేదో?

- కూటమి ప్రభుత్వం విజయవంతంగా ఏడాది పాలన పూర్తి చేసుకుంది
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- తాను ఎప్పుడూ రాష్ట్రం బాగుకోసమే ఆలోచిస్తా
- 2019లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం విధ్వంస పాలన చేసింది

**అమరావతి**

కూటమి ప్రభుత్వం విజయవంతంగా ఏడాది పాలన పూర్తి చేసుకుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తాను ఎప్పుడూ రాష్ట్రం బాగుకోసమే ఆలోచిస్తానని, 2019లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం విధ్వంస పాలన - మిగతా3లో

## రంగుల పిచ్చితో మొత్తం విద్యావ్యవస్థను నాశనం చేశారు



- సుపరిపాలనలో తొలి అడుగు వేశాం
- విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్
- పాలనలో ప్రభుత్వ ఉద్యోగస్తుల సహకారం ఎంతో అవసరం
- ఉద్యోగస్థులు తలుచుకుంటే స్వర్ణాంధ్ర ఖచ్చితంగా సాధ్యం అవుతుంది
- గత వైసీపీ పాలకుల అహంకారం, అరాచకంతో 151సీట్లు 11కే పరిమితం అయ్యాయి

**అమరావతి**

సుపరిపాలనలో తొలి అడుగు వేశామని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. పాలనలో ప్రభుత్వ ఉద్యోగస్తుల సహకారం ఎంతో అవసరమని చెప్పారు. ప్రభుత్వ అధికారులు కూడా ప్రజలకు మరింత దగ్గర అవ్వాలని సూచించారు. చాలా సమస్యలతో ప్రజలు అధికారుల దగ్గరకు వస్తారని.. వారిని ఆప్యాయంగా పలకరించి సమస్యల పరిష్కారం - మిగతా3లో



## 'రహస్య' చేతుల్లో.. ఖమేనీ భద్రత!

- ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీకి.. ఎవరికీ తెలియని అత్యంత రహస్య, ఉన్నతస్థాయి విభాగం భద్రత కల్పిస్తున్నట్లు సమాచారం.
- ఇజ్రాయెల్ నిఘావర్గాలు ఇప్పటికే తమ ప్రభుత్వంలోని వివిధ స్థాయిల్లోకి చొరబడినట్లు ఇరాన్ అనుమానిస్తోంది.
- "ఇటువంటి పరిస్థితుల్లో శత్రువులకు ఎలాంటి అవకాశం లేకుండా ఉంచేందుకు.. ఎవరికీ తెలియని విభాగం ఆయన భద్రత బాధ్యతలు నిర్వహిస్తోంది.

## ఏపీలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైఎస్సార్‌సీపీదే అధికారం

- పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణా రెడ్డి
- చంద్రబాబు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలం కావడమే కాదు.. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా నాశనమయ్యేలే చేశారు
- 'వైఎస్సార్సీపీలో క్రియాశీలక విభాగంలో ఉన్న మీ అందరి పాత్ర చాలా కీలకమైంది
- గతంలో మనకు అసెంబ్లీ ఎన్నికలకు మించి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు పట్టం కట్టారు
- పంచాయతీరాజ్ చట్టాన్ని బలోపేతం చేసేందుకు మీరంతా చొరవ తీసుకోవాలి
- రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే గ్రాస్ రూట్ లెవల్‌లో బలంగా ఉండాలి.




**తాడేపల్లి**

కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు, కక్షసాధింపు చర్యలు, వేధింపులు, రెడ్‌బుక్ రాజ్యాంగం ఇలా ఎన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టినా ఏపీలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైఎస్సార్సీపీ రికార్డు మెజార్టీలతో గెలుస్తుందని పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణా రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. - మిగతా3లో

## లోకేశ్ నెంబర్ 2

**విజయవాడ**

కూటమి ప్రభుత్వంలో నారా లోకేశ్ నిదానంగా కీలకంగా మారుతున్నారు. లోకేశ్ ను కేవలం మంత్రిపదవిలో చూడటానికి వీలులేదు. క్రమేపీ లోకేశ్ తండ్రి ముఖ్యమంత్రి చంద్రబాబుని దాటేసేందుకు ప్రయత్నాలు ఎప్పుడో ప్రారంభించినా ఇప్పుడిప్పుడే సఫలమవుతున్నట్లు కనిపిస్తున్నాయి. లోకేశ్ 2014 ఎన్నికలకు ముందు వరకూ బ్యాక్ ఎండ్ లో పార్టీలో పనిచేసినా ఎవరికీ పెద్దగా ఆయనపై ఒక అభిప్రాయం లేదు. కానీ 2014 ఎన్నికల్లో మంత్రి అయిన నాటి నుంచి పార్టీపై పట్టు సంపాదించుకున్నారు. నేతలను పక్కన పెట్టారు. కేవలం కార్యకర్తలనే దగ్గరకు తీసుకునే నేతగా నారా లోకేశ్ పేరు సంపాదించుకున్నారు. నారా లోకేశ్ కార్యకర్తల సంక్షేమాన్నిపట్టించుకోవడంలో చంద్రబాబు కంటే ముందున్నారన్న మాట ప్రతినోటా పార్టీలో వినపడుతుంది.. అర్హత ఉన్నోళ్లు టెన్షన్ పడక్కర్లేదు. కార్యకర్తల సంక్షేమం కోసం నారా లోకేశ్ తీసుకు వచ్చిన బీమా పథకాలు కానీ, కార్యకర్తలకు అన్యాయం జరిగితే వెంటనే స్పందించే తీరు కానీ, కార్యకర్తల వెన్నంటే ఉంటాననే బలమైన సంకేతాలు పంపడం వల్ల కానీ ఇప్పుడు పసుపు పార్టీ కార్యకర్తల నరనరాల్లో నారా లోకేశ్ నామస్మరణ మాత్రమే వినపడుతుంది. చెప్పాలంటే క్యాడర్ విషయానికి వచ్చేసరికి చంద్రబాబు లోకేశ్ కంటే కొంత వెనకబడి ఉన్నారనే అనుకోవాలి. లోకేశ్ మాట పార్టీలో చెల్లుబాటు - మిగతా3లో



## జగన్ రాజకీయ ముసుగులో

# ఉన్న నేరస్తుడు



- జగన్‌కు రాజకీయ లబ్ధి తప్పా.. మనుషుల ప్రాణాలంటే లెక్క లేదా
- హింసను జగన్ సమర్థించుకుంటున్నారు
- సింగయ్యను సమయానికి ఆస్పత్రికి తరలిస్తే బతికేవారు
- దళితుడు జగన్ కారు టైర్ కింద నలిగిపోయినా పట్టించుకోలేదు

**అమరావతి**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కావాలనే విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ధ్వజమెత్తారు. జగన్ వాహనం కింద ఓ వ్యక్తి పడిన ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. దయ, జాలి లేకుండా అతడ్ని ముళ్ల పొదల్లో పడేశారని హోంమంత్రి అనిత ఆవేదన వ్యక్తం చేశారు. ఇవాళ (సోమవారం) ఏపీ సచివాలయంలో హోంమంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. జగన్‌కు సత్తెనపల్లి పర్యటన సందర్భంగా జడ్‌ప్లస్ సెక్యూరిటీ కల్పించామని స్పష్టం చేశారు. పరామర్శకు వెళ్తూ జగన్ రోడ్‌షో చేశారని ధ్వజమెత్తారు. ఉదయం పదిన్నరకు తాడేపల్లి నుంచి బయల్దేరిన జగన్.. సాయంత్రం 4 గంటలకు రెంటపాళ్ల చేరుకున్నారని తెలిపారు. జగన్ కావాలనే బలప్రదర్శన చేసుకుంటూ వెళ్లారని చెప్పుకొచ్చారు. జగన్ రాజకీయ ముసుగులో ఉన్న నేరస్తుడు సింగయ్యను సమయానికి ఆస్పత్రికి తరలిస్తే - మిగతా3లో

# వైసీపీ యువ నాయకులు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో యువత పోరు కార్యక్రమానికి భారీ ఎత్తున కదం తొక్కిన యువత

**బద్వేల్ జూన్ 23 (ప్రజా జ్యోతి న్యూస్)** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు యువత పోరు కార్యక్రమానికి రాష్ట్ర స్టూడెంట్ విభాగం జనరల్ సెక్రటరీ దేవసాని ఆదిత్య రెడ్డి మరియు జిల్లా వాలంటీర్ విభాగం అధ్యక్షులు నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యం లో బద్వేలు మండలం బయనపల్లె గ్రౌండ్ నుండి భారీగా కదిలిన యువత ఈ సందర్భంగా వారు మీడియా వారితో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యార్థులకు మద్దతుగా కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ , వసతి దీవెన మరియు విద్యా దీవెన కింద ఇవ్వవలసిన బకాయిలు, మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ పై, నిరుద్యోగ యువతకు 3000 భృతి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వారి విశ్వాసాన్ని పటా పంచలు చేయడానికి నిరసిస్తూ ఈ కార్యక్రమానికి బయలు చేరుతున్నామన్నారు. ఈ కార్యక్రమం లో కడప జిల్లా వాలంటీర్ విభాగం అధ్యక్షులు నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి , సాయి నారాయణ రెడ్డి స్టూడెంట్ వింగ్ వైస్




ప్రెసిడెంట్, నరసింహ రెడ్డి యువజన విభాగం బద్వేలు నియోజక వర్గ అధ్యక్షులు, రవికుమార్ రెడ్డి వాలంటీర్ విభాగం బద్వేలు నియోజకవర్గ అధ్యక్షులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# టౌన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ చేతుల మీదుగా అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రశంస పత్రాలు అందజేత



**గుంతకల్లు జూన్ 23 (ప్రజా జ్యోతి)బీ** జూన్ 21న గుంతకల్లు పట్టణంలోనే రైల్వే గ్రౌండ్ నందు నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో పాల్గొన్న విద్యార్థితిని,విద్యార్థులకు మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ మోహన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది.సిటీ మిషన్ మేనేజర్ కిరణ్ మై పిల్లల్ని ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో నిర్వహిస్తున్నటువంటి సామాజిక కార్యక్రమాలలో పిల్లల తల వంతు బాధ్యతగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలి ఈ పిల్లల్ని ఆదర్శంగా తీసుకొని నేటి సమాజంలో జరిగే సామాజిక కార్యక్రమాలకు పాల్గొని విజయవంతం చేయాలని కోరినది. కమిటీ ఆర్గనైజర్ సురేఖ మాట్లాడు తూ తరచుగా సామాజిక కార్యక్రమాలు జరపడంలో ముందు ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ ఆర్గనైజర్స్ కిరణ్ మై మరియు నాగపల్లి సంధ్యా సమైక్య రిసోర్స్ పర్సన్ జింకల సరస్వతి తదితర మెప్మా సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఇంకొల్లులో డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్ ప్రారంభించిన మంత్రి లోకేష్



**బాపట్ల జూన్ 23 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ఇంకొల్లులో బాగా చదువుకున్నవారు రాజకీయాల్లోకి రావాలని, విద్యార్థులు పట్టుదలతో లక్ష్యాలను సాధించాలని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా ఇంకొల్లు గంగవరం రోడ్డులో మాజీ మంత్రి డా. దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్మితమైన డా. డీవీఆర్ సైనిక్ స్కూల్‌ను ఆయన సోమవారం లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ, తల్లులను గౌరవించి వారి ఆశీర్వాదంతో రోజు ప్రారంభించాలి. గురువులను దేవుడితో సమానంగా చూడాలి. విద్య వల్లే పేదరికం నుంచి బయటపడవచ్చు. దేశానికి సేవ చేసే సైనికులను గౌరవించటం మన బాధ్యత అని పేర్కొన్నారు. విద్య ద్వారా మార్పు సాధ్యమని, సైనిక్ స్కూల్‌ల ద్వారా నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నదే లక్ష్యమని చెప్పారు.ఒక్క పరీక్షలో విఫలమైతే జీవితమే ముగిసినట్టు భావించకండి. పట్టుదలతో కృషి చేస్తే గెలుపు ఖాయం అని తెలిపారు. మంగళగిరిలో మొదటిసారిపోటీచేసి ఓడిపోయానని రెండోసారి రాష్ట్రంలోనే మూడవ అత్యధిక మెజార్టీతో గెలిచిన అనుభవాన్ని ఈ సందర్భంగా వెల్లడించేరు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డా. దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, డీవీఆర్ సైనిక్ స్కూల్ కార్యదర్శి హితేష్ చెంచురామ్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన. నరేంద్రవర్మ, చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య, బాపట్ల కలెక్టర్ జె. వెంకట మురళీ, ఎస్పీ తుషార్ డూడీ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో సైన్యానికి సరికొత్త గన్స్ డీఆర్డీవోకు భారీ ఆర్డర్ ఇచ్చిన సైన్యం..!

భారత సైనికులకు త్వరలో అత్యాధునిక గన్‌లు అందనున్నాయి. ప్రస్తుతం ఉపయోగిస్తున్న స్టెర్లింగ్ కార్బైన్‌ల స్థానంలో ఈ కొత్త గన్‌లను సైన్యం ఇవ్వనున్నది. క్లోజ్ క్వార్టర్ బ్యాటిల్ కార్బైన్‌లు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. కొత్త అత్యాధునిక గన్‌ల తయారీ కోసం సైన్యం డిఫెన్స్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ భారత్ ఫోర్జ్ లిమిటెడ్‌లకు ఆర్డర్ ఇచ్చింది. ఆర్మీ రూ.2వేలకోట్ల విలువైన ఒప్పందానికి సంబంధించి డీఆర్డీవో, భారత్ ఫోర్జ్ లిమిటెడ్ ఎల్-1 బిడ్డర్స్‌గా ఎంపికయ్యాయి. 5.56ఐ45 %ఎఎ జూదీ% కార్బైన్‌ను డీఆర్డీవో ఆర్మమెంట్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ భారత్ ఫోర్జ్ లిమిటెడ్ రూపొందించాయి. ఈ కార్బైన్‌ను భారత్ ఫోర్జ్ అనుబంధ సంస్థ అయిన కళ్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్ లిమిటెడ్‌కు చెందిన పుణే యూనిట్లో ఉత్పత్తి అయ్యే అవకాశం ఉన్నది. భారత సైన్యం ప్రస్తుతం 1940లో రూపొందించిన సబ్-మెషిన్ గన్ అయిన స్టెర్లింగ్ కార్బైన్‌ను ఉపయోగిస్తోంది. సైన్యం చాలా కాలంగా స్టెర్లింగ్ కార్బైన్‌ను భర్తీ చేయడానికి సిద్ధమవుతోంది. ప్రస్తుత యుద్ధ పరిస్థితులకు స్టెర్లింగ్ కార్బైన్ సరిపోతదని సైన్యం భావించింది. ఈ క్రమంలోనే చాలారోజుల నుంచి క్లోజ్ క్వార్టర్ బ్యాటిల్ కార్బైన్స్ కోసం ప్రయత్నిస్తున్నది. పూణేలోని డీఆర్డీవో ఆర్మమెంట్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ కొత్త కార్బైన్‌ను రూపొందించాలని నిర్ణయించుకుంది. 5.56ఐ45 %ఎఎ జూదీ% కార్బైన్ చిన్న, తేలికపాటి కార్బైన్ కావడంతో ఎన్‌కౌంటర్లలో ఖచ్చితమైన ప్రతిస్పందన ఇవ్వనుండగా.. ఇందులో అనేక ఆధునిక ఫీచర్స్ ఉన్నాయి.

# ఆటో కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ తో కూడిన సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

ఏఐటీయూసీ

**బద్వేల్ జూన్ 23 (ప్రజా జ్యోతి న్యూస్)** సోమవారం నాడు బద్వేల్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఆటో స్టాండ్ వద్ద కార్మికులతో కలిసి సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మంది ఆటో డ్రైవర్లు ఉంటే ఆటో డ్రైవర్లు గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు ప్రయాణికులను గమ్య స్థలానికి చేరవేస్తూ ప్రభుత్వానికి కోట్ల రూపాయలు పన్నులు చెల్లిస్తున్న ఆటో డ్రైవర్లకు పిఎఫ్ ఈఎస్ఐ పెన్షన్తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారీగా జరిమానాలు పెంచుతూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 21 31 రద్దు చేసి డ్రైవర్లకు భద్రత కల్పించాలని కోరారు. డీజిల్ పెట్రోల్ థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ 30 శాతానికి తగ్గించాలని



ప్రభుత్వాన్ని కోరారు, ఆటో స్టాండ్లు మరియు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, ఏఐటీయూసీ కార్యదర్శి నాగేంద్ర, అధ్యక్షులు చిన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్, నాయకులు బాబు నరసింహులు పెంచలయ్య తదితర కార్మికులు పాల్గొన్నారు,

# జెడ్పీహెచ్ఎస్ స్కూల్ కి మంచినీటి సదుపాయం

నెరవేరిన విద్యార్థుల చిరకాళ్ళ వాంఛ

ఎమ్మెల్యే చొరవ తో మంజూరైన త్రాగునీటి బోర్



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్:** ఎన్నో ఏళ్లగా వాటర్ లేక ఇబ్బంది పడుతున్న రాపాక జడ్పీహెచ్ఎస్ స్కూల్ కి త్రాగునీరు బోర్ సదుపాయం లభించింది. గతంలో ఆమదాలవలస శాసనసభ్యులు,రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ దృష్టికి స్కూలు సమస్యను జిల్లా తెలుగు యువత జనరల్ సెక్రెటరీ బలగ శంకర్ భాస్కరరావు సమస్యను తీసుకువెళ్ళారు. దీంతో బోరు కోసం తన సొంత స్థలం ఇవ్వగా , జిల్లా పరిషత్ నిధులతో పైప్ లైన్ ద్వారా జడ్పీహెచ్ స్కూల్ కి మంచినీటికి ఇబ్బందు లేకుండా అందజేయడం జరిగింది. ఈ మేరకు స్కూల్ చైర్మెన్ కొంచాడ శేషగిరి రావు ,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు స్కూల్ సిబ్బంది వాటర్ పైప్ లైన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ కి వాటర్ సదుపాయం లభించడం తో ఉపాధ్యాయులు ,విద్యార్థులు, మిడ్ డే మిల్ సిబ్బంది ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కొంచాడ శేషగిరి రావు ,కూటమి నాయకులు బలగ శంకర్ భాస్కరరావు, ఖండాపు శ్రీనివాసరావు, కొంచాడ చిన్నమ్మ నాయుడు, ముల్లు హరినాధ, కొంచాడ గొల్లయ్య ,స్కూలు ఉపాధ్యాయులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వెల్దుర్తి మండల టీచర్స్ కు హెడ్మాస్టర్స్ గా ప్రమోషన్ బదిలీ అయినారు

**( ప్రజా జ్యోతి రిపోర్టర్ ) 23-06-2025** వెల్దుర్తి మండలంలో పీఎం శ్రీజిల్లా పరిషత్ బాలికల పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన టీచర్స్ కు ఈరోజు అక్కడ పనిచేస్తున్నటువంటి హెచ్ఎం చంద్రావతి విద్యా కమిటీ చైర్మన్ దాది పోగు రాజేష్ అక్కడ సిబ్బంది ఘనంగా సన్మానించడం జరిగింది బదిలీపై నుండి వచ్చిన వారికి స్వాగతం పలకడం జరిగింది అలాగే సాంస్కృతి సాంస్కృతిక కార్యక్రమాలు ఆటపాటలతో సిబ్బందికి సన్మానించడం జరిగింది అలాగే ఇక్కడి నుండి 11 మందిలో నలుగురు హెడ్మాస్టర్ గా ప్రమోషన్ విజయ మేడం రాధాదేవి మేడం శంకరమ్మ మేడం రామలక్ష్మి మేడం అలాగే ఇందిరా మేడం సరే సరిత మేడం విమల వాణి పద్మ మేడం తులసి లతిఫ నిర్మల మరి కొత్తగా 22 మంది టీచర్స్ పిఎంసి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు రావడం జరిగింది




# బాలికల ఉన్నంత పాఠశాల నుంచి నలుగురు విద్యార్థినిలు త్రిబుల్ ఐటీ కి సెలెక్ట్






**( ప్రజా జ్యోతి రిపోర్టర్ ) 23-06-2025.**వెల్దుర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల నుండి త్రిబుల్ ఐటీ కి సెలెక్ట్ అయినారు నలుగురు విద్యార్థినిలు కనీష్ సౌమ్య వీరిద్దరూ ఆర్కే వల్లి త్రిబుల్ ఐటీకు మేఘన లావణ్య వీరిద్దరూ ఒంగోలు త్రిబుల్ ఐటీ కు సెలెక్ట్ అయిన సందర్భంగా హెచ్ఎం చంద్రావతి విద్య కమిటీ చైర్మన్ దాది పోగు రాజేష్ అలాగే టీచర్స్ అందరు సంతోషం వ్యక్తం చేశారు నాలుగురు విద్యార్థినీలు 2024 - 25.సం. పీఎం శ్రీ జడ్పీహెచ్ బాలికల ఉన్నత పాఠశాలలో టాపర్స్ గా సెలెక్ట్ అయ్యారు

# మహిళా రక్షణకు శక్తి యాప్ కీలకం

ఎస్ఐ అనిత

గుడ్ టచ్ బాడ్ టచ్‌పై అవగాహన కల్పించిన శక్తి టీం

**బాపట్ల జూన్ 23 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** జిల్లా ఎస్పీ తుషార్ డూడీ ఆదేశాల మేరకు, బాపట్ల మండలంలోని అప్పికట్ల జడ్పీ హైస్కూల్లో శక్తి హెడ్‌క్వార్టర్స్ టీం ఆధ్వర్యంలో గుడ్ టచ్ - బాడ్ టచ్ పై విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న మహిళా ఎస్ఐ ఎం. అనిత మాట్లాడుతూ, మహిళల భద్రత కోసం రూపొందించిన 'శక్తి యాప్' వినియోగం గురించి విద్యార్థినులకు వివరించారు. అత్యవసర సమయంలో తక్షణ పోలీసు సహాయం అందుకునేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రతి విద్యార్థిని తన మొబైల్‌లో శక్తి యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలని సూచించారు. మహిళలకు సత్వర సహాయం కోసం శక్తి వాట్సాప్ నంబర్ 79934 85111 ను ఉపయోగించవచ్చని,




కాల్ లేదా వీడియో కాల్ ద్వారా సహాయం కోరితే కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి తక్షణ స్పందన అందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శక్తి బృందం సభ్యులు వేణుబాబు హనుమంతరావు నాయక్ జానకి, పాఠశాల హెడ్‌మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు

## రెండేళ్లుగా 'పహల్గామ్' ముష్కరులు యాక్టివ్?

న్యూఢిల్లీ: జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ లో ఇటీవల జరిగిన ఉగ్రదాడిపై దర్యా ప్తు సంస్థలు తమ విచారణను కొనసా గిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ముష్క రులకు సంబంధించిన పలు విషయా లు వెలుగు చూస్తున్నాయి. జమ్మూ ప్రాంతంలో రెండేళ్లుగా యాక్టివ్‌గా ఉన్న ఈ ముష్కరులు.. భారత భద్రతా దళాలపై జరిగిన మూడు ప్రధాన దాడులలో పాల్గొన్నారనే అనుమానాలున్నాయి. పహల్గామ్ దాడి వెనుక ఉన్న ఉగ్రవాదుల జాడను భద్రతా సంస్థలు సేకరించాయి. ఈ ఉగ్రవాదులు పూంచ్‌లోని డెహ్రా కి గలి (డీకేజీ) ద్వారా భారత్‌లోనికి చొరబడి 2022 చివర లేదా 2023 ప్రారంభం నుండి జమ్ముకశ్మీర్ అంతటా తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడయ్యింది. జమ్ము ప్రాంతంలో ఒక సంవత్సరానికి పైగా చురుకుగా ఉన్న ఈ బృందం 2024 ద్వితీయార్థంలో భారత భద్రతా దళాలపై దాడులకు తెగబడిందని తెలుస్తోంది. ఈ ముష్కరుల బృందం తొలిసారిగా 2023 డిసెంబర్ 21న పూంచ్‌లోని సురాన్‌కోట్‌లోని బుఫ్లియాజ్ ప్రాంతంలో జరిగిన దాడిలో పాల్గొంది. నాటి దాడిలో నలుగురు భారత ఆర్మీ సైనికులు మరణించారు. 2024 మేలో బక్రాబల్ మొహల్లా వద్ద భారత వైమానిక దళ కాన్వాయ్‌పై జరిగిన మెరుపుదాడిలోనూ వీరి ప్రమేయం ఉందని నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. పూంచ్‌లోని దట్టమైన అడవులు, పర్వత ప్రాంతాలలో నెలల తరబడి కార్యకలాపాలు సాగించిన ఈ బృందం 2024లో కశ్మీర్‌కు తన స్థావరాన్ని మార్చుకున్నట్లు తెలుస్తోంది. పహల్గామ్ దాడికి ముందు వీరు సమావేశమయ్యారని దర్యాప్తులో వెల్లడయ్యింది.

## కులం పేరుతో దూషిస్తూ.. ఇండిగో సిబ్బందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు

**న్యూఢిల్లీ:** ఇండిగో ఎయిర్‌లైన్స్ ట్రైనీ పైలట్ ఒకరు.. సంచలన ఆరోపణలకు దిగారు. తనను కులం పేరుతో అతిదారుణంగా దూషించారంటూ సహచరులపై ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురుగ్రామ్‌లోని ఎయిర్‌లైన్స్ హెడ్‌క్వార్టర్స్ ఈ ఘటన జరగ్గా.. పోలీసులు ఈ వ్యవహారంపై దర్యాప్తు ముమ్మరం చేశారు. బెంగళూరుకు చెందిన శరణ్ కుమార్(35) అనే ఇండిగో ట్రైనీ పైలట్.. ఎమ్మార్ క్యాపిటల్ టవర్ 2లో జరిగిన మీటింగ్‌కు హాజరయ్యారు. ఆ టైంలో మరో ముగ్గురు ఉద్యోగులు అతన్ని ఉద్దేశించి దారుణమైన వ్యాఖ్యలు చేశారు.

## ఉగ్ర మూకలకు వణుకు పుట్టించడంలో 'ఆపరేషన్ సిందూర్' సక్సెస్

**ఢిల్లీ:** ఉగ్రవాదులకు వణుకు పుట్టించడంలో ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పహల్గాం ఉగ్ర దాడులకు ప్రతీకారంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసిన విషయం తెలిసిందే. సోమవారం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్‌నాథ్.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తన రెండో ఏడాది పదవీకాలం (ఆగస్టు 2023- జులై 2024)లో చేసిన 51 ప్రసంగాల కలెక్షన్‌తో రూపొందించిన పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైన్యం చేపట్టిన ఆపరేషన్ అన్ని లక్ష్యాలనూ సాధించిందన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండవ సంవత్సరం పదవీ కాలంలో చేసిన 51 ప్రసంగాలతో కూడిన కలెక్షన్‌ను రాజ్‌నాథ్ సింగ్ సోమవారం ఆవిష్కరించారు. ఇది వికసిత్ భారత్ దార్శనికతకు ఓ కర్మగ్రంథంగా మారుతుందని పేర్కొన్నారు. వింగ్స్ టు అవర్ హోప్స్ వాల్యూమ్- 2 అనే ఈ గ్రంథం 2047 నాటికి వికసిత్ భారత్‌ను నిర్మించాలనే లక్ష్యాన్ని సాధించేందుకు ఓ మార్గనిర్దేశకత్వాన్ని అందిస్తుందని అభిప్రాయపడ్డారు.

# ‘ఏపీలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైఎస్సార్‌సీపీదే అధికారం’

-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం ప్రజల్లో ఇదే చర్చ జరుగుతోందన్నారు సజ్జల. చంద్రబాబు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలం కావడమే కాదు.. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా నాశనమయ్యేలే చేశారని సజ్జల విమర్శించారు. వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రా రెడ్డి అధ్యక్షతన జరిగిన ‘పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సజ్జల మాట్లాడారు. ‘వైఎస్సార్‌సీపీలో క్రియాశీలక విభాగంలో ఉన్న మీ అందరి పాత్ర చాలా కీలకమైంది, గతంలో మనకు అసెంబ్లీ ఎన్నికలకు మించి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు పట్టం కట్టారు, అందరూ సమిష్టిగా పనిచేయడం వల్ల అరుదైన విజయం సాధించాం, పంచాయతీరాజ్ విభాగంను బలోపేతం చేయాలని జగన్ గారు చెప్పారు, మీ విభాగం బలోపేతం అయినప్పుడే మనకు స్థానిక సంస్థల్లో బలంగా ఉండగలుగుతాం, ప్రజలకు, పార్టీకి ఉపయోగపడేలా మీ నాయకత్వం పటిష్టం కావాలి. ఇందులో భాగంగానే ఈ సమావేశాలు నిర్వహిస్తున్నాం. పంచాయతీ రాజ్ చట్టాన్ని బలోపేతం చేసేందుకు మీరంతా చొరవ తీసుకో వాలి. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే గ్రాస్ రూట్ లెవల్‌లో బలంగా ఉండాలి. కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు, కక్షసాధింపు చర్యలు, వేధింపులు, రెడ్‌బుక్ రాజ్యాంగం ఇలా ఎన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టినా ఏపీలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైఎస్సార్‌సీపీ రికార్డు మెజార్టీలతో గెలుస్తుంది,



ప్రజల్లో, పార్టీ క్యాడర్ లో ఇదే చర్చ జరుగుతోంది. చంద్రబాబు సంక్షేమ పథకాలు అమలుచేయడం లేదు, లా అండ్ ఆర్డర్ పూర్తిగా నాశనం అయింది, సామాన్యులు కూడా బలవుతున్నారు, గవర్నెన్స్ పూర్తిగా భ్రష్టుపట్టింది, మళ్ళీ గెలవలేమన్న భయంతో కూటమి నేతలు ఎవరి స్థాయిలో వారు అడ్డంగా దోచుకుంటున్నారు, ఈ ఏడాదిలో 1.67 లక్షల కోట్ల అప్పులు చేసింది కూటమి ప్రభుత్వం, అమరావతిలో 40 వేల ఎకరాలు చాలవన్నట్లు మరో 40 వేల ఎకరాల భూములు లాక్కునే ప్రయత్నం జరుగుతోంది. మొబిలైజేషన్ అడ్వాన్స్ పేరుతో దోపిడీ నేరుగా పదిశాతం కమిషన్ తీసుకుంటున్నారు, వేలకోట్లు దోచుకోవడం లక్ష్యం, ప్రజల ఆకాంక్షలు, కోరికలతో సంబంధం లేకుండా పాలన సాగుతోంది, కూటమి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీల అమలుపై ప్రజలే నిలదీసేలా మన కార్యాచరణ ఉండాలి, అందుకు ప్రజలను అప్రమత్తం చేద్దాం. ప్రజలను చైతన్యం చేయడానికి అవసరమైన కార్యక్రమాలు మనం నిరంతరం చేయాలి, క్షేత్రస్థాయి వరకు మనం బలోపేతం కావాలి, అందుకే వివిధ విభాగాలతో సమావేశాలు జరుపుతున్నాం, కమిటీలు అన్నీ పూర్తి చేయాలి, మన కమిటీలు అన్నీ పూర్తయితే వైఎస్సార్‌సీపీ క్రియాశీలక సైన్యంగా 18 లక్షల మంది సిద్దమవుతారు. టెక్నాలజీని ఉపయోగించుకుని మన వాయిస్ బలంగా ప్రజల్లోకి తీసుకెళదాం. మన శక్తిసామర్థ్యాలు జగన్‌ను మరోసారి సీఎంగా చేసుకునేందుకు, పార్టీని బలోపేతం చేసుకునేందుకు వినియోగిద్దాం’ అని సజ్జల సూచించారు.

**ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడదాం..**

మన పంచాయతీ రాజ్ విభాగం అప్రమత్తంగా ఉండి, ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టాలని వైఎస్సార్‌సీపీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ‘ఉపాధి హామీ నిధుల దోపిడీని అడ్డుకుందాం. కూటమి నేతలు అడ్డగోలుగా దోచుకుంటున్నారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపును అడ్డుకునేందుకు కూటమి నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు, వాటిని ధీటుగా ఎదుర్కొందాం. స్థానిక సంస్థల్లో మన ఉనికిని చాటి చెబుదాం. అనేక అంశాలపై మన విభాగంలో క్రియాశీలకంగా ఉన్నవారంతా ఎప్పటికప్పుడు స్పందించి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడదాం’ అని పిలుపునిచ్చారు.

# డబుల్ ఇంజిన్ సర్కారు ఎలా ఉంటుందో చూపించాం

-మొదటిపేజీ తరువాయి

పోలవరం పూర్తయితే రాష్ట్రానికి నీటి సమస్య సమసిపోతుంది. 2022-23కు నీతిఆయోగ్ నివేదిక ప్రకారం రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది. వైకాపా హయాంలో నిధులు మళ్లించి దుర్వినియోగం చేశారు.

**అధికారంలోకి రాగానే వాటిపైనే సంతకం చేశా**

అధికారంలోకి రాగానే నాలుగు సంతకాలు పెట్టాను. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. వైకాపా హయాంలో రెవెన్యూ రికార్డులను అస్తవ్యస్థం చేశారు. వాటిని సరిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నాం. 213 అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం పెడుతున్నాం. విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్రం రూ.11,400 కోట్లు సాయం చేసింది. అమరావతిని మళ్లీ పట్టాలెక్కించాం.. పూర్తి చేస్తాం. పోలవరం ప్రాజెక్టుకు రూ.12,500 కోట్లు కేటాయించారు. విశాఖ రైల్వే జోన్ పనులు జరుగుతున్నాయి. ‘తల్లికి వందనం’ హామీని పూర్తిగా నిలబెట్టుకున్నాం. అడ్మిషన్లు పూర్తయ్యాక ఒకటో తరగతి, ఇంటర్ విద్యార్థులకూ ఇస్తాం.

**12.2 శాతం వృద్ధిరేటు సాధించాం**

90 శాతం రాయితీతో డ్రిప్ పరికరాలు ఇస్తున్నాం. సౌరశక్తి ఉత్పత్తి, వినియోగంపై విస్తృత ప్రచారం చేస్తున్నాం. ఆదరణ కింద ఎస్సీలు, బీసీలకు అండగా ఉన్నాం. హంద్రీనీవాకు ఒకే ఏడాది రూ.3,800 కోట్లు ఖర్చు చేస్తున్నాం. పర్యాటకానికి పరిశ్రమ హోదా కల్పించాం. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ పేరుతో నియోజకవర్గానికో కేంద్రం ఏర్పాటు చేస్తాం. ప్రతి కుటుంబం నుంచి ఒక ఆంత్రపెన్యూర్ రావాలి. అనేక కష్టాలున్నా.. 12.2 శాతం వృద్ధి రేటు సాధించాం. విజయవాడ, విశాఖ మెట్రోలకు అనుమతులు వస్తున్నాయి. మద్యం, ఇసుక విధానాలు కొత్తవి తెచ్చాం. ముందుకొచ్చిన పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తున్నాం. ఇప్పటివరకు 31 పారిశ్రామిక పాలసీలు తీసుకొచ్చాం.

**ముఠా తగాదాలు తుదముట్టించాం**

రాయలసీమలో ముఠా తగాదాలు తుదముట్టించాం. వైకాపా హయాంలో గంజాయిని పెంచి పోషించారు. మేం వచ్చాక గంజాయి పంటను పూర్తిగా నిర్మూలించాం. గంజాయి పండించినా, అమ్మినా, వాడినా కఠిన చర్యలు తప్పవు.



రాజకీయ ముసుగులో నేరాలు చేయాలంటే నావద్ద కుదరవు. మేం అధికారంలోకి వచ్చాక ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు తీర్చాం. సమస్యలు అధిగమించేలా కార్యాచరణ తయారు చేస్తున్నాం. ప్రభుత్వ నిర్ణయాలను అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో అమలు చేయాలి. కొత్త రోడ్లు వేశాం. పాడైన రోడ్లకు మరమ్మతులు చేశాం. వచ్చే మూడేళ్లలో అమరావతిని ఒక స్థాయికి తీసుకెళ్తాం. ప్రారంభోత్సవానికి మళ్లీ మూడేళ్లలో రావాలని ప్రధాని మోదీని కోరాం.

**బనకచర్లతో ఇబ్బందేం లేదు**

గోదావరి మిగులు జలాలు రెండు రాష్ట్రాలూ వాడుకోవచ్చు. ఏటా 3వేల టీఎంసీలు సముద్రంలోకి పోతున్నాయి. ఎంతగా వాడుకున్న 200 టీఎంసీలు మాత్రమే వాడుకోగలం. బనకచర్ల వద్ద ఎవరికీ ఇబ్బంది లేదు. గోదావరి జలాల వినియోగంతో 2 రాష్ట్రాలు బాగుపడతాయి. రాయలసీమను హార్టీకల్చర్ హబ్‌గా మారుస్తాం. కోస్తాంధ్రను ఆక్వా కల్చర్ హబ్‌గా మారుస్తాం. ప్రజలపై ధరల భారం పడకుండా ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. అదే రోజున ఆటో డ్రైవర్లకు కూడా ఆర్థిక సాయం చేస్తాం.

**-4ను ఉద్యమ స్ఫూర్తితో తీసుకెళ్లాలి**

సమాజంలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. ధనవంతుడు ఇంకా ధనికుడు అవుతున్నాడు. పేదవాడు ఇంకా పేదరికంలోకి వెళ్తున్నాడు. మనతో పుట్టినవాళ్లు ఇంకా పేదరికంలోనే ఉన్నారు. సమాజం అండతోపైకి వచ్చినవారు తిరిగి సమాజానికి ఇవ్వాలి. బిల్‌గేట్స్ తన సంపదలో 99శాతం తిరిగి సమాజానికి ఇస్తున్నారు. సరైన సమయంలో సరైన సాయం చేస్తే.. అనేక మంది పైకి వస్తారు. పీ-4ను ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నా. ఈ కార్యక్రమంలో ధనికులు, పారిశ్రామికవేత్తలు, అధికారులు భాగస్వాములు కావాలి. రూ.9.34 లక్షల విలువైన ఎంవోయూలు చేశాం. కంపెనీలు వస్తే లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. పెట్టుబడిదారులకు వివిధ రకాల రాయితీలు ఇస్తున్నాం. వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం.

**స్వర్ణాంధ్ర-2047 కోసం యంత్రాంగం సిద్ధం**

స్వర్ణాంధ్ర-2047 అమలు కోసం యంత్రాంగం సిద్ధం చేశాం. ఏపీలో ప్రస్తుతం తలసరి ఆదాయం రూ.2.6 లక్షలు ఉంది. 2047 నాటికి మన తలసరి ఆదాయం రూ.55 లక్షలు కావాలి. యోగా డేను ఘనంగా నిర్వహించుకున్నాం. ఉన్నతమైన లక్ష్యాలు పెట్టుకుంటే మన పనులు కూడా ఆ దిశగా ఉంటాయి. ఉత్తర్‌ప్రదేశ్, బిహార్ రాష్ట్రాల్లో జనాభా బాగా పెరుగుతోంది. మిగతా రాష్ట్రాల్లో పెరగడం లేదు. పిల్లలు భారం కాకూడదు.. వాళ్లను ఆస్తిగా పరిగణించాలి. ఇవాళ ఎక్కడ చూసినా చిన్న కుటుంబాలే కనిపిస్తున్నాయి. రాష్ట్రానికి రూ.7 లక్షల కోట్ల జీఎస్‌డీపీ తగ్గింది. ఒకసారి జీఎస్‌డీపీ పెరిగితే నిరంతరం రెవెన్యూ పెరుగుతుంది. 2029 నాటికి తలసరి ఆదాయం, జీఎస్‌డీపీ బాగా పెరగాలి.

**ఇదే జోరు కొనసాగిద్దాం**

మారిన ఆహార అలవాట్లను పరిశీలించి పంటలు పండించాలి. ప్రకృతి సేద్యం ద్వారా పండించిన వాటికి మంచి ధర వస్తోంది. నియోజకవర్గాల అభివృద్ధికి ఎమ్మెల్యేలు, ఎంపీలు కృషి చేయాలి. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయుల్లో ప్రణాళికలు ఉండాలి. ప్రజాప్రతినిధులంతా పని చేయాల్సిందే.. తప్పించుకోవడం సాధ్యం కాదు. ప్రస్తుతం వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 503 సేవలు అందిస్తున్నాం. త్వరలోనే 703కి పెంచుతాం. ఇప్పుడు చేయాల్సింది హార్డ్ వర్క్ కాదు.. స్మార్ట్ వర్క్. ఈ ఏడాది చేసిన పనులను మరో నాలుగేళ్లు కొనసాగిద్దాం. మనిషికి తనకున్న శక్తిసామర్థ్యాలపై అనుమానం ఉంటుంది. కానీ, తెలివితేటలను ఆచరణలో పెడితేనే అద్భుతాలు జరుగుతాయి” ” అని చంద్రబాబు అన్నారు.

# రంగుల పిచ్చితో మొత్తం విద్యావ్యవస్థను నాశనం చేశారు

-మొదటిపేజీ తరువాయి

కోసం కృషి చేయాలని చెప్పారు. ఉద్యోగస్థులు తలుచుకుంటే స్వర్ణాంధ్ర ఖచ్చితంగా సాధ్యం అవుతుందని అన్నారు. గత వైసీపీ పాలకుల అహంకారం, అరాచకంతో 151సీట్లు 11కే పరిమితం అయ్యాయని.. ఈ విషయాన్ని కూటమి నేతలు గుర్తుపెట్టుకోవాలని సూచించారు. రంగుల పిచ్చితో మొత్తం విద్యావ్యవస్థను వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాశనం చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'సుపరిపాలనలో తొలి అడుగు పేరిట' ఏడాది పాలనపై ఇవాళ(సోమవారం) ఏపీ సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో లోకేష్ పాల్గొని మాట్లాడారు. ఐదేళ్ల పరిపాలనలో అప్పుల రాష్ట్రంగా మార్చారని మంత్రి నారా లోకేష్ మండిపడ్డారు. మొన్నటి ఎన్నికల్లో నిజంగా గెలిచింది రాష్ట్ర ప్రజలేనని తెలిపారు. వైసీపీ హయాంలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదని చెప్పారు. వైసీపీ నేతలు ప్రజాసమస్యలను పట్టించుకోలేదని అన్నారు. గతంలో ప్రశ్నిస్తే లాఠీ దెబ్బలు, అరెస్టులు, వేధింపులు ఉండేవని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలు సుఖశాంతులతో ఉన్నారని చెప్పారు. నియంత పాలన నుంచి ప్రజలకు నిజమైన స్వేచ్ఛ వచ్చిందని తెలిపారు. ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా ఎక్కువ మొత్తం పింఛన్లను తాము ఇస్తున్నామని చెప్పారు. తల్లికి వందనం పేరుతో ఒకటో క్లాస్ నుంచి ఇంటర్ వరకు సాయం చేశామని తెలిపారు. ఇంకా చేయాల్సిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చాలా ఉన్నాయని ఒక్కొక్కటీ వరుసగా చేసుకుంటూ పోతున్నామని వివరించారు. అన్న క్యాంటీన్లు, ఉచిత గ్యాస్ అమలు చేస్తున్నామని వెల్లడించారు. మెగా డీఎస్సీ ద్వారా 16 వేల 347 పోస్టుల భర్తీ చేశామని ప్రకటించారు. భూములను కొట్టేయడానికి జగన్ తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని గుర్తుచేశారు. పవన్ కల్యాణ్ నాయకత్వంలో పంచాయతీలకు మంచిరోజులు వచ్చాయని చెప్పారు మంత్రి నారా లోకేష్. పొగాకు, మామిడి,



మిర్చి రైతుల సమస్యలపై యుద్ధప్రాతిపదికన స్పందించామని మంత్రి నారా లోకేష్ అన్నారు. సీమలో హార్టికల్చర్, రెన్యువబుల్ ఎనర్జీ హచ్‌లు వచ్చాయని గుర్తుచేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అన్ని పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వస్తున్నాయని తెలిపారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కేంద్రం సహకరిస్తోందని చెప్పుకొచ్చారు. రాజకీయాలకు అతీతంగా విద్యాశాఖ ఉండాలని సూచించారు. గతంలో పుస్తకాల దగ్గర నుంచి అన్నింటిపైనా జగన్ బొమ్మలు ఉండేవని ఎద్దేవా చేశారు. రంగుల పిచ్చితో మొత్తం విద్యావ్యవస్థను నాశనం చేశారని ఫైర్ అయ్యారు. తాము అధికారంలోకి వచ్చాక విద్యార్థులకు సన్నబియ్యం పెడుతున్నామని తెలిపారు. చిక్కీల దగ్గర నుంచి పుస్తకాల వరకు ఎక్కడా తమ ఫొటోలు లేవని స్పష్టం చేశారు. 9,800 పాఠశాలల్లో వన్ క్లాస్ వన్ టీచర్ విధానం తీసుకువచ్చామని తెలిపారు. ఉద్యోగుల కోసం జీవో 117 రద్దు చేశామని పేర్కొన్నారు మంత్రి నారా లోకేష్.ఏడాది పాలనలో అన్నీ సాధించామని తాము కాలర్ ఎగరేసి తిరగట్లేదని మంత్రి నారా లోకేష్ చెప్పారు. ఇంకా చేయాల్సింది ఎంతో ఉందనే పట్టుదలతోనే ముందుకు వెళు తున్నామని అన్నారు. ఏడాది పాలనలో ఏం చేశారని ప్రశ్నించే వారికి మెజారిటీ హామీలు అమలు చేసి చూపామని గర్వంగా చెప్పగలమని.. ప్రజల్లో చిరునవ్వు తీసుకొచ్చామని చెప్పారు. జూన్ 4వ తేదీ ప్రజలు విజయం సాధించి ఏపీ చరిత్ర తిరగరాసిన రోజు అని గుర్తుచేశారు. గత ఐదేళ్ల విధ్వంస పాలనకు విముక్తి కలిగిన రోజు అని తెలిపారు. అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తూ అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధికి కృషి చేస్తున్నామని వెల్లడించారు మంత్రి నారా లోకేష్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ పరుగులు పెడుతోందని మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. ఐదేళ్లలో సాధించలేనిది ఏడాదిలోనే సాధించి చూపామని అన్నారు. ఉద్యోగులే ప్రభుత్వానికి గుండెకాయ అని అభివర్ణించారు. ప్రజలకు చేరువగా వెళ్లి సేవలందించాలని కోరారు. దేవుడు కూడా అన్ని సమస్యలు తీర్చలేరని చెప్పారు. అవకాశం ఉన్నంత వరకూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం పెట్టిపోయిన బకాయిలను కూడా త్వరగా చెల్లిస్తున్నామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## కూటమి ప్రభుత్వం రాకుంటే ఏపీ ఏమయ్యేదో..?

-మొదటిపేజీ తరువాయి

చేసిందని తెలిపారు. ఏడాది పాలనపై కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ‘సుపరిపాలనలో తొలి అడుగు’ సమావేశంలో ఆయన మాట్లాడారు. “వైకాపా పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. అధికారులు కూడా భయపడేవారు. ఆఖరికి చంద్రబాబును కూడా అనేక రకాలుగా వేధించారు. వైకాపా పాలన చూశాక ఏపీకి అసలు వెలుగు వస్తుందా? అని అనుకున్నా. కూటమి ప్రభుత్వం రాకుంటే ఏపీ ఏమయ్యేదో అనిపించింది. కుటుంబ సభ్యులతో సహా మమ్మల్ని అనేక ఇబ్బందులు పెట్టారు. సుపరిపాలన అందించాలనే లక్ష్యంతో అందరం ముందుకొచ్చాం. మా పోరాటాన్ని ప్రజలు గుర్తించి మాకు అండగా నిలిచారు. ప్రధాని మోదీ రాష్ట్రానికి అండగా ఉన్నారు. కుదేలైన ఆర్థిక వ్యవస్థను చంద్రబాబు గాడిన పెడుతున్నారు. ఏడాది కాలంలో రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టాం. వైకాపా ప్రభుత్వం ,ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను పక్కదారి పట్టించింది. గ్రామపంచాయతీలకు ఇచ్చే నిధులు పెంచాం. పల్లెపండగ ద్వారా గ్రామీణ రోడ్లకు మహర్దశ తెచ్చాం. వైకాపా నేతలు అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచకాలే ఇప్పుడూ చేస్తున్నారు. గొంతులు కోస్తామనే బెదిరింపులకు, తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు. వైకాపాకి ప్రతిపక్షానికి కావాల్సిన సంఖ్య కూడా లేదు. ప్రతిపక్ష హోదా దక్కని వైకాపా వైఖరిలో ఏ మాత్రం మార్పు రాలేదు. శాంతిభద్రతల విషయంలో ఏమాత్రం ఉపేక్షించేది లేదు. మేం చట్టబద్ధంగా వ్యవహరించాలి కాబట్టి పద్ధతిగా ఉంటున్నాం. ఎన్నో దెబ్బలు తిని, ఇక్కడి వరకు వచ్చాం. పిచ్చివేషాలు వేస్తే తొక్కి నారతీస్తాం. ప్రజల్లో భయాందోళన కలిగించాలని చూస్తే సహించం” అని పవన్ హెచ్చరించారు.

## లోకేశ్ నెంబర్ 2

-మొదటిపేజీ తరువాయి

అవుతుందన్న అభిప్రాయం మరింత బలపడటంతో ఇప్పుడు లీడర్లు కూడా లోకేశ్ చుట్టూ ప్రదిక్షిణలు చేస్తున్నారు. ఇది పార్టీ పరంగా మాత్రమే. ఇక చంద్రబాబు కున్న రాజకీయ అనుభవం రాకపోయినా ఆయన వెంట నడుస్తూ వ్యూహాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు.ప్రభుత్వంలో నెంబర్ 2 ఎవరంటే ఎవరైనా ఠక్కున నారా లోకేశ్ పేరు మాత్రమే చెబుతారు. పవన్ కల్యాణ్ నెంబర్ 3 అనాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. నారాలోకేశ్ పవన్ కల్యాణ్ కు సంబంధించిన శాఖల్లో వేలు పెట్టరు.కానీ, మిగిలిన అన్ని శాఖల విషయంలో మాత్రం లోకేశ్ ముద్ర ఉండేలా చూసుకుంటున్నారు. పాలనలో తన పట్టు నిరూపించుకోవడం కోసం లోకేశ్ టీం మన మిత్ర యాప్ ను తేవడమే కాకుండా ప్రజలకు ప్రభుత్వాన్నిచేరువ చేసేందుకు ప్రయత్నిస్తుంది. దాదాపు 150 రకాల సేవలు మన మిత్ర ద్వారా కేవలం వాట్సప్ ద్వారా పరిష్కరించడంలో లోకేశ్ టీం సక్సెస్ అయింది. ఇక తల్లికి వందనం నిధులు విడుదల చేయించి తన శాఖలోనూ తనకు తిరుగులేదని లోకేశ్ నిరూపించుకున్నారు. ఢిల్లీ లో పర్యటిస్తూ... చంద్రబాబు కూడా నారా లోకేశ్ కు మరింతగా పొలిటికల్ గ్రిప్ సంపాదించుకునేందుకు తరచూ ఢిల్లీ పర్యటనలకు పంపుతున్నారు.గతంలో చంద్రబాబు రాష్ట్రానికి సంబంధించిన సమస్యలపై తరచూ ఢిల్లీ వెళ్లేవారు. కానీ ఈ మధ్య కాలంలో నారా లోకేశ్ తరచూ ఢిల్లీ వెళుతుండటం కూడా తన తర్వాత లోకేశ్ అని ఢిల్లీ పెద్దలకు కూడా చెప్పే ప్రయత్నం చేస్తున్నట్లే కనిపిస్తుంది. ఢిల్లీకి వెళ్లిన నారా లోకేశ్ రెండు రోజుల పర్యటించి వివిధ కేంద్ర మంత్రులను కలసి రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులపై చర్చించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కూడా కలిసి వచ్చారు. దీనికితోడు కాగ్నిజెంట్ ప్రతినిధులతో సమావేశమై విశాఖలో ఐటీ క్యాంపస్ ఏర్పాటుకు ఒప్పించగలిగారు.

## జగన్ రాజకీయ ముసుగులో ఉన్న నేరస్తుడు

-మొదటిపేజీ తరువాయి

బతికేవారని హోంమంత్రి అనిత అన్నారు. దళితుడు జగన్ కారు టైర్ కింద నలిగిపోయినా పట్టించుకోలేదని మండిపడ్డారు. జగన్‌కు రాజకీయ లబ్ధి తప్పించి మనుషుల ప్రాణాలంటే లెక్క లేదా అని ప్రశ్నించారు. జగన్ పర్యటనలో ఇద్దరు చనిపోయినా పర్యటన కొనసాగించారని ఫైర్ అయ్యారు. బెట్టింగ్‌లో అప్పులపాలై చనిపోయిన వ్యక్తికి విగ్రహం పెట్టించారని చెప్పుకొచ్చారు. తన పర్యటనలో ఇద్దరు చనిపోయినా జగన్ రెడ్డి ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. జగన్‌కు ఇంకా సీఎం కుర్చీలో కూర్చోవాలనే దురాశ ఉందని చెప్పారు. జగన్ వాహనం కిందపడే సింగయ్య నలిగిపోయినట్లు వీడియో ఉందని అన్నారు. సింగయ్య మృతిని వైసీపీ నేతలు నిస్సిగ్గుగా సమర్థిస్తున్నారని.. చనిపోయింది తమ పార్టీ కార్యకర్తేగా అని కొంతమంది నేతలు అంటున్నారని తెలిపారు. జగన్ రాజకీయ ముసుగులో ఉన్న నేరస్థుడని ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చిన బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో జగన్ ఎందుకు వెళ్లట్లేదని ప్రశ్నించారు. జగన్ కావాలనే విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ధ్వజమెత్తారు హోంమంత్రి అనిత.

హింసను జగన్ సమర్థించుకుంటున్నారు

నాయకులు అనే వారు ఎంతో బాధ్యతగా ఉండాలి. పరిస్థితులు జగన్ వచ్చాక ఇంతగా దిగజారిపోయాయా అనిపిస్తోంది. హింసను చేస్తూ దాన్ని జగన్ సమర్థించుకుంటున్నారు. పొదిలిలో వైసీపీ అరాచకం చూశాం... ఆ వెంటనే రెంటపల్లె వెళ్తాం అన్నారు. వెంటనే మేము నోటీస్ ఇచ్చాం. ఇంతమందితోనే వెళ్లాలని చెప్పాం. పరామర్శకు వెళ్లే వ్యక్తి రోడ్ షో చేశారు. జగన్ నిర్లక్ష్యం కారణంగా సింగయ్య, రెడ్డి అనే వాళ్లు చనిపోయారు. అప్పటికీ కూడా ఇంకా సమర్థించుకోవడం దారుణం. ఆ వీడియో మార్ఫింగ్ అని కూడా ఫ్యాన్ పార్టీ నేతలు అంటున్నారు. ఇంత దారుణమా. మంత్రి నారా లోకేష్ పరామర్శకు వెళ్తే ఫొటో కూడా ఇవ్వరు... అది ఆయన రాజకీయ పరిణతి. మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న జగన్‌కి బాధ్యత లేదా. వైసీపీ కార్యకర్త పేరుతో ఒక చేత్తో గొడ్డలి.. మరో చేత్తో వైసీపీ జెండా పట్టుకుంటారు. కార్యకర్త ప్రదర్శించిన ప్లకార్డులు సినిమా డైలాగ్‌లు తప్పేముందని జగన్ సమర్థిస్తారా. సినిమాలో చెప్పిన డైలాగ్‌లు బయట నిజం చేస్తాం అంటే ఎలా. పరామర్శకు వెళ్లే వ్యక్తికి 7గంటల పాటు రోడ్ షో అవసరమా? పరామర్శను బలప్రదర్శనగా మార్చుకుంటారా? జగన్, అతని మనుషులు రాజకీయాలను దిగజారుస్తున్నారు. మానవత్వం లేకుండా హింసను ప్రేరేపిస్తున్న రాజకీయ నాయకులను ఏమనాలో కూడా అర్థం కావట్లేదు. సమాజంలో జగన్ లాంటి మనుషులు ఉండటం అవసరమా అని ప్రతీ ఒక్కరూ ఆలోచన చేయాలి’ అని హోంమంత్రి అనిత కోరారు. జగన్ నంగనాచిలా ఇంట్లో కూర్చుని అసత్య ట్వీట్‌లు పెడితే ప్రజలు నమ్మేస్తారనుకుంటున్నాడా.? కార్యకర్తలు ఉన్మాదుల్లా తన వద్దకు రావాలని జగన్ కోరుకుంటున్నాడు. అందుకనుగుణంగా పోలీసు భద్రతను సైతం లెక్కచేయట్లేదు. సింగయ్య మృతితో నాకేంటి సంబంధం అంటూ జగన్ తన విలువను ఇంకా దిగజార్చుకుంటున్నాడు. ప్రాథమిక సమాచారం ఆధారంగానే ఆ రోజు ఎస్పీ వేరే వాహనం ఢీ కొట్టిందని చెప్పారు. ఆధారాలు దొరికాక అదే ఎస్పీ కేసును ముందుకు తీసుకెళ్లారు. చంద్రబాబు పర్యటనలకు గతంలో ఆంక్షలు పెట్టామా అంటున్న జగన్ ... ఇంటి గేటుకు తాళ్లు కట్టింది మరిచారా? చంద్రబాబుని విమానాశ్రయంలో అడ్డుకోలేదా. లోకేష్ యువగళం పాదయాత్రలో మైకు, స్టూలు కూడా లాక్కుని పారిపోలేదా? జడ్ ప్లస్ భద్రతలో భాగంగా జగన్‌కు ఎలాంటి భద్రత కల్పించాలో కల్పిస్తున్నాం. కందుకూరులో తొక్కిసలాట జరిగి తెలుగుదేశం కార్యకర్తలు చనిపోతే చంద్రబాబు వెంటనే మీటింగ్ రద్దు చేశారు. ఆస్పత్రికి వెళ్లి వెంటనే క్షతగాత్రులను పరామర్శించారు. మరుసటి రోజే బాధిత కుటుంబాల ఇంటికి వెళ్లి పరామర్శించారు’ అని హోంమంత్రి అనిత వెల్లడించారు.

## ఇంధనశాఖలో దళారీల రాజ్యం

**విజయవాడ :** ఏపీ ఇంధన శాఖలో తాత్కాలిక ఉద్యోగుల పెత్తనం సాగుతోంది. లక్షల కోట్ల ఖరీదైన ప్రాజెక్టుల బాధ్యతల్ని అనుభవం లేని వారికి, కన్సల్టెంట్లకు అప్పచెప్పడం వెనుక ఆంతర్యం ఏమిటనే చర్చ జరుగుతోంది. ఓ ఉన్నతాధికారి కనుసన్నల్లో జరుగుతున్న నియామకాలు, విధుల కేటాయింపులో మతలబు ఏమిటనే చర్చ ప్రభుత్వ వర్గాల్లో జరుగుతోంది.ఇంధన రంగంలో పురోగతి సాధించేందుకు ప్రైవేట్ భాగస్వామ్యంతో లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు వివిధ దశల్లో సాగుతున్నాయి.ఏపీ జెన్‌కో పరిధిలోని సాంప్రదాయేతర ఇంధన వనరుల శాఖ ద్వారా ప్రైవేట్ పెట్టుబడులతో ఈ ప్రాజెక్టుల్ని చేపడుతున్నారు. ప్రస్తుతం ఇంధన శాఖలో కీలక నిర్ణయాలన్నీ ఓ అధికారి కనుసన్నల్లోనే జరుగుతున్నాయి. వీటిపై ఐఏఎస్‌ల పర్యవేక్షణ లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. కొన్నేళ్లుగా ఏపీలో సోలార్, గ్రీన్ ఎనర్జీ, పంప్డ్ స్టోరేజీ వంటి పద్ధతుల్లో విద్యుతుత్పత్తి కోసం భారీ పెట్టుబడులతో ప్రాజెక్టుల్ని చేపట్టారు. భవిష్యత్‌లో ఏర్పడే విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి సాధించడంతో పాటు గ్రిడ్ అవసరాలను తీర్చేలా భారీ ఎత్తున ప్రాజెక్టుల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంటోంది. దాదాపు రూ.3లక్షల కోట్ల ఖరీదు చేసే ప్రాజెక్టుల్ని ఏపీ ఇంధన శాఖ ఆధ్వర్యంలో వివిధ దశల్లో ఉన్నాయి.

# యువతను నిలువునా మోసం చేసిన కూటమి ప్రభుత్వం

## నిరుద్యోగ భృతికి ఎగమానం జాడ లేని జాబ్ కాలెండర్
## లక్షలాది ఉద్యోగులను రోడ్డున పడేసిన కూటమి ప్రభుత్వం
## యువతకు ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని తక్షణమే అమలు చేయాలి
## మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ,వైఎస్సార్సీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్

**శ్రీకాకుళం,ప్రజా జ్యోతి న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అబద్ధపు మాటలు చెప్పి అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం యువతను నిలువునా మోసం చేసిందని ,మాజీ స్పీకర్, వైఎస్సార్సీపీ జిల్లా పార్లమెంట్ పరిశీలకులు తమ్మినేని సీతారాం,జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. వైఎస్సార్సీపీ అధిష్ఠానం పిలుపుమేరకు శ్రీకాకుళం జిల్లా పూలే పార్క్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు నిరసన తెలుపుతూ యువత పోరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైఎస్సార్సీపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొని భారీ ఎత్తున నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన ఏ ఒక్క హామీను అమలు చేయక కూటమి ప్రభుత్వం నిరుద్యోగులను దగా చేసిందన్నారు. హామీలను అమలు చేయకపోగా ఉన్న ఉద్యోగాలను తొలగించి ఉద్యోగులను రోడ్డున పడేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అధికారంలోకి వస్తే వాలంటీర్లకు రూ. 10000 జీతం అందజేస్తామని చెప్పి ఇప్పి వాలంటీర్ వ్యవస్థ లేకుండా చేశారని ఆరోపించారు. లక్షలాది మంది వాలంటీర్లు నేడు అయోమయ పరిస్థితుల్లో ఉన్నారని వాపోయారు. ఎం.డి. తో వాహనాలను తొలగించడం తో సుమారు 20 వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. ప్రజల చెంతకు రేషన్ సరుకులను అందించేందుకు వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తే వాటిని తొలగించి రేషన్ దుకాణాలను తెరచి ప్రజలను చంద్రబాబు ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందని తెలిపారు. వృద్ధులు , వికలాంగులు మహిళలు రేషన్ సరుకులు తీసునేందుకు తీవ్ర స్థాయిలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి న పరిస్థితులు నేడు ఎదురయ్యాయని పేర్కొన్నారు. యువతకు ఉద్యోగం వచ్చినంత వరకు నిరుద్యోగ భృతి కల్పిస్తామన్న హామీని విస్మరించిందన్నారు.ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సిదిరి అప్పల రాజు , టెక్కలి నియోజకవర్గం సమన్వయ కర్త పేరాడ తిలక్ , మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ,జిల్లా పరిషత్ చైర్మన్ పిరియా విజయా , వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు,రాష్ట్ర కార్యదర్శి కిల్లి వెంకట సత్యన్నారాయణ, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు, ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయ కర్త చింతాడ రవికుమార్ ,యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్, స్వరూప్ , నత్తు రామారావు ,ధర్మాన కృష్ణ చైతన్య ,జిల్లా నలు మూలల నుండి చెందిన నాయకులు , కార్యకర్తలు,యువకులు ,ప్రజలు పాల్గొన్నారు.



# పి ఫోర్ సర్వే పేదవాడిని సుసంపన్నుండి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం.

## ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ.



**పోడూరు / పెనుమంట్ర, జూన్ 23,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** దారిద్ర రేఖకు దిగువనున్న పేదవారిని పి ఫోర్ సర్వే ద్వారా సంపన్నున్ని చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం కొయ్యేటిపాడు లో పల్లె పల్లెకు మన పితాని కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారికి ఉద్యోగ ఉపాధి ద్వారా ఆర్థిక స్తోమత కలిగిన వ్యక్తిగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన అని అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అప్పు చేసి ప్రభుత్వాన్ని నడుపుతున్నామన్నారు. 2024 ఏప్రిల్ 2025 మార్చి వరకు మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అడ్వాన్స్ తెచ్చి కూటమిని ఆర్థిక ఇబ్బందుల్లో నెట్టివేశారన్నారు. వచ్చే ఏడాది 2026 మార్చి ఆర్థిక వృద్ధి పెరిగి ప్రభుత్వం నడిపిస్తామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు ప్రజలకు తెలపాల్సిన అవసరం మాపై ఉందని అన్నారు.ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా ముందుకు నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తుందని నూతన విద్యా విధానానికి శ్రీకారం చుట్టిందన్నారు.ఒక్కొక్క విద్యార్థికి 90 వేల రూపాయలు ఖర్చు చేస్తుందని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం సూపర్ ఫైన్ సన్న బియ్యాన్ని వండడం జరుగుతుందన్నారు, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర నాణ్యమైన విద్యాసామగ్రి అందజేశామన్నారు. క్వాలిఫైడ్ టీచర్లచే ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన జరుగుతుందని మారుతున్న ప్రపంచ విద్యా ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని కరికులం మారుస్తున్నామని తెలిపారు. ప్రజలకు అభివృద్ధి సంక్షేమంతో పాటు వైద్యం, విద్య ప్రాధాన్యతీస్తూ విద్యార్థులకు ఉన్నత చదువులు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్రీ మునిరెడ్డి, మాజీ జెడ్పిటిసి సత్తిసాయి, ఆదినారాయణ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కర్రీ ఈశ్వర్ రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు సత్తి బామిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కర్రీ అచ్యుతరామిరెడ్డి, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు వెలగల బుల్లి రామిరెడ్డి, కడలి ఏడుకొండలు, ఇందుకూరి వెంకట నరసింహ రాజు, తేతలి వెంకటరామారెడ్డి మండల తాసిల్దార్ వై రవికుమార్ ఎంపీడీవో ఎమ్మెస్ ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

# 11 చార్జి సీట్లు ఉన్న మీ పార్టీ అధ్యక్షుడు జగన్ ఆ పార్టీలో ఉన్న మీరు అసలైన దొంగలు

## వైసీపీ నాయకులపై టిడిపి నాయకులు ఫైర్




**గుంతకల్లు జూన్ 23 (ప్రజా జ్యోతి):** 11 చార్జి సీట్లు ఉన్న మీ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆ పార్టీలో ఉన్న మీరు అసలైన దొంగలు, దొంగల పార్టీ. అలాంటి దొంగల పార్టీలో ఉన్న మీకు ప్రతి ఒక్కరు దొంగలు కనిపించడం సహజమే.తెలుగుదేశం పార్టీ అంటే క్రమశిక్షణకు మారుపేరు అని టిడిపి నాయకులు సోమవారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.టిడిపి నాయకులు మాట్లాడుతూ మా శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం దమ్మున్న నాయకుడు నిజాయితీగా నిజాన్ని నిర్భయంగా చెప్పే నాయకుడని ఆరోజు పార్టీ కార్యక్రమంలో చెప్పిన మాట ఏమిటంటే పదవులు పొందుతున్న టిడిపి నాయకులు ఏ విధంగా కష్టపడాలంటే వైసిపి పార్టీ నుంచి స్థానిక ఎన్నికలలో ఓడిపోతాం అనే భయంతో నామినేషన్ వేయడానికి కూడా భయపడేలా ఉండాలని సూచిస్తున్నాను అని అన్నారు. ఈ మాటను వక్రీకరించి ప్రజల లో వైసీపీ పార్టీకి ఉనికి లేకుండా పోతుందన్న భయంతో కాంట్రవర్సీలు సృష్టించి ఏదో విధంగా ప్రభుత్వంపై బురద చల్లాలని చేస్తున్న కుట్ర తో మాట్లాడుతు న్నారని,సోమవారం గుంతక ల్లు మండల మాజీ మున్సిపల్ చైర్మన్ జింకల.రామాంజనేయు లు వైసీపీ పార్టీ నుంచి టిడిపి లోకి వచ్చిన నాయకులను చెడ్డి గ్యాంగ్ అంటూ మాట్లాడ డం సమంజసం కాదు,ఆ మాటను వెంటనే వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలి. జింకల రామాంజనేయులు మునిసిపల్ కార్యాలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు బర్త్ సర్టిఫికేట్,డెత్ సర్టిఫికెట్ కొరకు వచ్చిన ప్రజల వద్ద డబ్బులు వసూలు చేస్తున్న దొంగలు మీరు.జగ్జీవన్ కాలనీలో సిసి రోడ్డు భూమి పూజ నువ్వు కూడా పాల్గొన్నావు ఆరోజు గుమ్మనూరు నారాయణ స్వామికి పూల మాలవేసి దండం పెట్టావ్ అప్పుడే మర్చిపోయావా.నీ ఒక వార్డులోనే కాదు నియోజక వర్గ మొత్తం బేదాభిప్రాయం లేకుండా శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం అభివృ ద్ధి పనులు చేస్తున్నారు.అంటూ వైసిపి నాయకులపై టిడిపి నాయకులు నిప్పులు చెరిగారు.ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు విద్యారాణి, వై.సుధాకర్, టిడిపి నాయకురాలు అంజలి దేవి,టిడిపి నాయకు లు జింకల.జగన్నాథ్,చికెన్ జగన్,మహాదేవ్,మాతృ నాయక్, చంద్రయ్య ,ఎన్. రవికుమార్, ఎల్లిపాయల ఆనంద్, ఎన్ .వీరేష్, విజయ్,సి. శ్రీనివాసులు, అరుణ్,మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## పీఎం-జన్‌మన్‌తో ఆదివాసీల అభివృద్ధి...
## ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస బాబు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 23** ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం-జన్‌మన్) కార్యక్రమం కింద కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ(పీవీటీజీ) గ్రామాలకు మౌలిక వసతులు కల్పించి సంపూర్ణ అభివృద్ధికి కృషిచేస్తున్నదని ఎంపీడీవో సిహెచ్. శ్రీనివాస బాబు, అన్నారు. సోమవారం పోలవరం మండలం తా నలకుంట గ్రామంలో నిర్వహించిన 'పీఎం జన్‌మన్' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర పథకాల ద్వారా పక్కా ఇళ్ల నిర్మాణం, రహదారుల అభివృద్ధి, మొబైల్ మెడికల్ యూనిట్ల ద్వారా ఆరోగ్య పరిరక్షణ, నిరంతర నీటి సౌకర్యం, ప్రతి ఇంటికీ విద్యుత్, అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటు, మల్టీపర్పస్ కేంద్రాలు, సోలార్ వీధి దీపాలు, మొబైల్ టవర్లు, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అన్ని పథకాల ద్వారా లబ్ధి పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో యు రాజారావు, సర్పంచ్ కోక్కెర వెంకటలక్ష్మి, ఇన్చార్జ్ సెక్రటరీ వై కొండలరావు, పీసా కమిటీ అధ్యక్షులు కె పోశమ్మ, పీసా కమిటీ సెక్రటరీ పెంటా రెడ్డి, ఏపిఎం జేమ్స్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గంగరాజు, ఎంపీటీసీ కే చిట్టమ్మ, వీఆర్వో సింగరాజు, ఇంచార్జ్ హౌసింగ్ ఏఈ హరే రామ్, పి ఆర్ సందీప్, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది హరీష్, వెంకటేష్, మరియు అన్ని శాఖల సిబ్బంది, గ్రామ ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీద నాయకులు మీద కార్యకర్తల మీద చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని




**గుంతకల్లు జూన్ 23 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు నియోజకవర్గ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీద నాయకులు మీద కార్యకర్తల మీద చేసిన అనుచిత వ్యాఖ్య లను వెనక్కు తీసుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేయడం జరిగింది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాయలసీమ జోనల్ ఇన్చార్జిగా ఉన్న ఎక్స్ మున్సిపల్ చైర్మన్ జింకల రామాంజనేయులు,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు వీరేష్,బీసీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు రంగనాయకులు రైతు విభాగం నియోజకవర్గం అధ్యక్షుడు బాబురావు, మున్సిపల్ వింగ్ నియోజకవర్గ అధ్యక్షుడు కురుబ లింగన్న, పోలింగ్ బూత్ కమిటీ నియోజకవర్గ అధ్యక్షుడు మౌలా వాణిజ్య విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు షాబుద్దీన్ ఐటి వింగ్ నియోజకవర్గ అధ్యక్షుడు సూర్య ప్రకాశ్ రెడ్డి, గుంతకల్లు పట్టణ మండలాధ్యక్షులు ఏం.డి.ఆర్ ఖలీల్ ,పి.రాము కౌన్సిలర్లు సుమోభాష ,ఎల్లప్ప దర్గా నాయుడు కో ఆప్షన్ సభ్యులు ఫ్లయింగ్ మాబు మైనార్టీ నాయకులు ఎం ఎం రేమన్ సినియర్ నాయకులు భావన్న,నూరు నిజామి ఆర్ డి జి భాష పట్టణ ఉపాధ్యక్షులు తిమ్మప్ప,నవీన్ ప్రధాన కార్యదర్శిలు కరీంఖాన్ వీరన్న మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్వీఆర్ మోహన్ నాయకులు రంగారెడ్డి ఆరిఫ్ బికే రంగా, పరశురాముడు, మాజి కౌన్సిలర్ బట్నపాడు సుంకప్ప మహమ్మద్ హుస్సేన్ మద్దికేర ప్రతాప్, హజి దాసరి హరి ,నరేశ్ మండల నాయకులు గోవింద నాయక్, సోమిరెడ్డి నాగిరెడ్డి, వై టీ చెరువు దశరథ సర్పంచ్ బొజ్జన్న పాత కొత్తచెరువు రంగన్న మండల ఉపాధ్యక్షుడు ములకలపెంట హనుమంతు, నేల్లగొండ అశోక్ మొదలగున్నవారు పాల్గొన్నారు.

## శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మర్యాద పూర్వకంగా కలిసిన...ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ సిబ్బంది...



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 23** విజయవాడలోని స్పోర్ట్స్ అథారిటీ క్యాంప్ ఆఫీసు నందు శాప్ డైరెక్టర్ గా నియమితులైన కొవ్వాసు. జగదీశ్వరిని, మర్యాద పూర్వం కలిసిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ సిబ్బంది ఆమెకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ శాఖ సిపిఐ కార్యదర్శిగా బైరాగి పట్టెడ వి శ్రీనివాసులు

**ప్రజల భాగస్వామ్యంతో ఇంటింటిపై ఎర్రజెండా**
**ప్రతి గ్రామంలో 100 చెట్లను నాటుదాం**
**100 ఇళ్లపై ఎర్ర జెండాలు కడదాం**
**హరినాథ్ రెడ్డి పిలుపు**

**జూన్ 23, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** గ్రామీణ శాఖ మహాసభ సిపిఐ జిల్లా సమితి సభ్యులు కామ్రేడ్ చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగినది ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు హరినాద్ రెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళిలు హాజరయ్యారు పరిశీలకులుగా సిపిఐ నగర కార్యదర్శి జెల్లా విశ్వనాథం జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ లు హాజరయ్యారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం పేదల విముక్తి కోసం భారతదేశంలో 100 సంవత్సరాలుగా సిపిఐ పార్టీ కృషి చేస్తుందని భారత స్వాతంత్ర పోరాటంలో సంపూర్ణ స్వాతంత్రం కోసం మొట్టమొదట నినదించిన పార్టీ సిపిఐ అని దేశంలో మొట్టమొదటి కార్మిక సంఘాన్ని స్థాపించింది సిపిఐ అని అనేక చట్టాలను బ్రిటిష్ వారితో పోరాడి సాధించిన ఘనత కార్మిక వర్గాన్ని ఏకం చేసిన ఘనత ఏఐటియుసిది అని భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ చట్టం ప్రైవేటు బిల్లు ద్వారా భారత పార్లమెంటులో ప్రవేశపెట్టి విజయం సాధించి దేశంలోని భవన నిర్మాణ రంగంలో లక్షలాదిమంది భవన నిర్మాణ కార్మికులకు వారి జీవితాల్లో వెలుగులు నింపింది సిపిఐ ఎర్ర జెండా అని ఆయన కొనియాడారు సిపిఐ పార్టీ 100 సంవత్సరాలలో పూర్తి చేసుకున్న సందర్భంగా వాడు వాళ్ళ ఇంటిపై సిపిఐ జెండాలు ఎగరవేసుకొని 100 సంవత్సరాల శుభ సందర్భంగా ప్రతి గ్రామంలో 100 చెట్లను నాటడం 100 ఇండ్లపై సిపిఐ జెండాలు కట్టడం 100 కాగడాలతో ప్రదర్శనలు చేయడం వందమంది ఎర్ర షర్టులతో కవాతుల నిర్వహించడం వివిధ రకాల వినూత్న కార్యక్రమాలతో ప్రజలలో సిపిఐ పార్టీ విశిష్టతను సిపిఐ పార్టీ చరిత్రను వివరించడం కోసం గ్రామ గ్రామాన సభలు సమావేశాలు జరపాలని సమావేశం తీర్మానించింది గ్రామీణ ప్రాంత ఏరియా సిపిఐ పార్టీ శాఖ కార్యదర్శిగా వి శ్రీనివాసులు ఏకగ్రీవ ఎన్నిక సాయి నగర్ అవిలాల విజయనగర్ కాలనీ శ్రీనివాసపురం కాలూరు తనపల్లి ప్రాంతాలలో పార్టీ నిర్మాణంకు కృషి చేయాలని గ్రామీణ ప్రాంతాలలో ఉన్న రైతు సంఘం వ్యవసాయ కార్మికులు నివాస ప్రాంతాలు అక్కడ గ్రామాలలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కు ప్రణాళిక అబద్ధంగా పనిచేయాలని ఉపాధి హామీ పనులు పరిశీలన చేయాలని ఆ రకంగా భారత కమ్యూనిస్టు పార్టీని వాడు వాడేలా విస్తరణకు కృషిచేసి నగర మండల జిల్లా రాష్ట్ర జాతీయ మహాసభల జయప్రదం కు భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యులు విశేషమైన కృషి అందించాలని ప్రజలలో ప్రచారాన్ని నిర్వహించాలని సమావేశం తీర్మానించింది ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు గోవిందస్వామి గారు పర్యవేక్షించారు సిహెచ్ రమణ నర్సింహులు వర్ధన్ మనోహరాచారి జయరాం దాము వెంకటేష్ దేవేంద్ర నాగరత్నమ్మ గోవర్ధన్ రాజయ్య ఆదయ్య మనీ లక్ష్మయ్య చంగల్ రాయులు మునిశంకర్ బాబు తదితరులు పాల్గొన్నారు



# తిరుచానూరు సిపిఐ కార్యదర్శిగా- ఎమ్ ఆర్ పల్లి శ్రీనివాసులు

**సమస్యలు లేని సమ సమాజ స్థాపన సిపిఐ ధ్యేయం**
**హరినాధ రెడ్డి ఇంటింటిపై ఎర్రజెండా వాడ వాడలా సిపిఐ జెండా సూళ్లూరుపేట సిపిఐ జిల్లా మహాసభకు సన్నద్ధం కండి పి మురళి**

**జూన్ 23, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** సిపిఐ తిరుచానూరు శాఖ రెండవ మహాసభ సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ హరినాద్ రెడ్డి గారు సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి గారు హాజరు అయ్యారు పరిశీలకులుగా సిపిఐ నగర కార్యదర్శి విశ్వనాథం కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ లు హాజరయ్యారు ఈ మహాసభలో గడిచిన రెండు సంవత్సరాల కాలంలో సిపిఐ పార్టీ సాధించిన పోరాటాలు పాల్గొన్న పార్టీ సభ్యులు నివాస ప్రాంతాలలో సిపిఐ పార్టీ చేసిన కృషి ప్రజా సమస్యలను గుర్తించడంలో వాటిని పరిష్కారంలో చేసిన కృషి సమీక్ష చేయడం జరిగింది అలాగే రాబోయే రెండు సంవత్సరాల కాలంలో సిపిఐ పార్టీ చేయవలసిన పోరాట కర్తవ్యాలు కోర్కెల పత్రాన్ని తయారు చేయడం జరిగింది నివాస ప్రాంతాల కృషి పై అక్కడ ఉన్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు కాలనీ నివాస ప్రాంతాలలో జనరల్ బాడీ సమావేశాలు జరిపి ప్రజల భాగస్వామ్యంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చర్చించి వాటి పరిష్కారానికి పోరాట కార్యక్రమాలు రూపొందించాలని కాలనీలా అభివృద్ధి కమిటీలు ఏర్పాటు చేయాలని ప్రజాసంఘాలు లో పనిచేస్తున్న వారందరితో విస్తృత ప్రజాసంఘాల నిర్మాణం చేపట్టాలని అందుకోసం నిత్యం నిరంతరం ప్రజలలో ఉండి పని చేయాలని అందుకు ప్రణాళికను రూపొందించడం జరిగింది అలాగే శాఖ నుండి మండల పట్టణ జిల్లా రాష్ట్ర జాతీయ మహాసభలు మే నెల నుండి సెప్టెంబర్ నెల వరకు షెడ్యూల్ ను జాతీయ సమితి విడుదల చేసిందని అందులో భాగంగానే శాఖా మహాసభలు జరుగుతున్నాయని సిపిఐ పార్టీ నిర్వహించే ప్రజాసంఘాలు నిర్వహించే పోరాట కార్యక్రమాలలో పార్టీ సభ్యులందరూ చాలా చురుకుగా పాల్గొనాలి ప్రజలందరూ సమీకరించాలి సంఘాలు పెట్టాలి సమస్యల పరిష్కారం కు నిరంతర పోరాటాలు నిర్వహించాలని మహాసభకు హాజరైన నాయకులు దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా శాఖ కార్యదర్శిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది తిరుచానూరు పార్టీ సిపిఐ కార్యదర్శిగా ఎం ఆర్ పల్లి శ్రీనివాసులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అలాగే ఏరియా బాధ్యుల ను కూడా నిర్ణయించడం జరిగింది - దామినేడు లక్ష్మీ నగర్ యోగిమల్లవరం తిరుచానూరు వివి నగర్ రామకృష్ణారెడ్డి నగర్ తారకరామ కాలనీ ప్రశాంతి నగర్ చంద్రశేఖర్ కాలనీ నివాస ప్రాంతాలలో కృషి జరపాలని సమావేశం తీర్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వెంకటసుబ్బయ్య పుంగావనం వేణుగోపాల్ మస్తానమ్మ శివ శంకర్ పర్వీన్ దామోదర్ రెడ్డి బాబు ఈశ్వరమ్మ మల్లికార్జున్ ఏడుకొండలు రమేష్ పలని రెడ్డి నాయక్ ఆనంద్ ఉమా శంకర్ సుమిత్ర ఘని నరసింహులు తదితరులు పాల్గొన్నారు



# ఆఫ్ షోర్ నిర్వాసితుల సమస్యలపై ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలి.

**నిర్వాసితుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముట్టడి...**

**శ్రీకాకుళం జూన్ 23, ప్రజా జ్యోతి న్యూస్** ఆఫ్ షోర్ నిర్వాసితుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, నిర్వాసితుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈరోజు నిర్వాసితులతో కలిసి జిల్లా గ్రీవెన్స్ సెల్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ 18 ఏళ్లు కావస్తున్న ప్రాజెక్టు పని నత్తనడకగా సాగుతోందని ధ్వజమెత్తారు. నిర్వాసితులు చాలా రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపడుతున్న కూటమి ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం అన్యాయం అని అన్నారు. రిజర్వాయర్ పనులు ప్రారంభించి చాలా ఏళ్లు గడుస్తున్న, ప్రాజెక్టు అంచనా వ్యయం రూపాయలు 120 కోట్లనుంచి రూపాయలు 55 కోట్ల వరకు పెంచినప్పటికీ, నిర్వాసితులకు చెల్లించవలసిన పరిహారం విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. జిల్లాలో ఉన్న మంత్రులు, పలాస,పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే లు జోక్యం చేసుకొని నిర్వాసితులతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ సమస్య పరిష్కారమయేంత వరకు ఎంతటి పోరాటమైన కొనసాగిస్తామని పిలుపునిచ్చారు. 18 ఏళ్ల నిండిన యువతి, యువకులకు యూత్ ప్యాకేజీ మంజూరు చేయాలని, నిర్వాసితులందరికీ ఇల్లు నిర్మించి ఇవ్వాలని,2013 భూ సేకరణ చట్ట ప్రకారం భూములకు పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. హిరమండలం నిర్వాసితులకు ఇచ్చిన 460 జీవో ప్రకారం




పూర్తిస్థాయి ప్యాకేజీ ఇవ్వాలని అన్నారు. నిర్వాసితుల న్యాయమైన సమస్యలు పరిష్కార విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి వారి సమస్యలు పరిష్కారం చేయాలని , లేనియెడల భవిష్యత్తులో నిర్వాసితులతో కలిసి మరిన్ని పోరాటాలకు శ్రీకారం చుడతామని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ బయటికి వచ్చి నిర్వాసితుల సమస్యలను పరిష్కారం చేయాలని పిలుపునివ్వగా, డి ఆర్ వో గారు బయటికి వచ్చి నిర్వాసితులతో మాట్లాడి మీ సమస్య పరిష్కారానికి జిల్లా కలెక్టర్, ప్రభుత్వం దృష్టిలో పెట్టి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సింహాచలం, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం యుగంధర్, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి లండ వెంకటరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శు లు బొత్స సంతోష్, కొన్న శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శిర్ల ప్రసాద్, చీపురుపల్లి గ్రామ సర్పంచ్ ఈశ్వర రావు పెద్ద ఎత్తున నిర్వాసితులు పాల్గొన్నారు.

## కొత్తూరు మండలం లో పలు పరామర్శలలో పాల్గొన్న లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు.



**కొత్తూరు జూన్ 23, ప్రజా జ్యోతి న్యూస్** కొత్తూరు మండల కేంద్రంలో గండివలస ధర్మారావు తల్లి,అలాగే కొత్తూరు మండల కేంద్రంలో చివిడి భాస్కర రావు కోడలు అనారోగ్యం వలన మరణించిన విషయం తెలుసుకున్న లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అలాగే దిమిలి గ్రామానికి చెందిన దారపు నారాయణ మూర్తి భార్య అనారోగ్యం వలన మరణించిన విషయం తెలుసుకున్న లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు.అలాగే అదే గ్రామానికి చెందిన తులసీ బాబు అభిమాని వండాన లాల్ బాబుకి ప్రమాదవశాత్తు చెయ్యి విరిగిన విషయం తెలుసుకున్న లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు పరమర్శించారు. ఆఅలాగే అదే గ్రామంలో టిడిపి కార్యకర్త దారపు షణ్ముఖ రావు హార్ట్ ఆపరేషన్ జరిగిన తెలుసుకుని ఆయన్ని పరామర్శించి ధైర్యంగా ఉండమని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమాల్లో ఆయన తో పాటు లోతుగెడ్డ లక్ష్మీ నారాయణ నాయుడు, గోగుల చిట్టి బాబు , పడాల వెంకట క్రిష్ణ, దారపు రామక్రిష్ణ,కాశీ బాబు, దారపు ఖగేశ్వరావు, దారపు చినబాబు, దారపు కాశీ బాబు, దారపు రమణ మూర్తి, దారపు వెంకటేశ్వర రావు,లోతుగెడ్డ శంకరరావు మొదలగు వారు ఉన్నారు.

## యస్వీయూ గణాంకశాస్త్ర విభాగంలో సింపోసియా



**జూన్ 23 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం గణాంకాల విభాగం జూన్ 23 నుండి 29 వరకు “గణాంకాలు మరియు డేటా సైన్స్‌లో స్థిరమైన ఇటీవలి అభివృద్ధి” అనే అంశంపై ఒక వారం సింపోజియంను ప్రారంభించింది. తిరుపతిలోని ఐఐటి విజిటింగ్ ప్రొఫెసర్ ఆచార్య వి.వి.రావు ముఖ్యఅతిథిగా హాజరై సెమీకండక్టర్ తయారీలో గణాంకాలు మరియు డేటా సైన్స్ శక్తిపై కీలక ప్రసంగం చేశారు. యస్వీయూ రిజిస్ట్రార్ , ప్రోగ్రామ్ కన్వీనర్ ఆచార్య ఎం.భూపతి నాయుడు నేటి కాలంలో డేటా సైన్స్ ఆవశ్యకతను గురించి మాట్లాడారు.ఉపాధి ప్రయోజనం కోసం డేటా సైన్స్‌లో గణాంకాల ప్రాముఖ్యత గురించి ప్రోగ్రామ్ ఛైర్ పర్సన్ ,సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పద్మావతి వివరించారు . గణాంకాల విభాగం అధిపతి ఆచార్య సరోజమ్మ ,ఈ ప్రోగ్రామ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ,ఆచార్య వెంకటరమణ రెడ్డి, ఆచార్య జయసుబ్బారెడ్డి, ఆచార్య భారతి,ఆచార్య సుగుణమ్మ, రిటైర్డ్ ఆచార్యులు బాలసిద్దముని, వెంకటరమణయ్య, రాజశేఖర్ రెడ్డి, అకడమిక్ కన్సల్టెంట్లు, పరిశోధకులు,విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.


## స్విమ్స్ కార్మికులకు వేతనాలు పెంచాలి.

**యాజమాన్యం బెదిరింపులు మానుకోవాలి.**
**శానిటేషన్ పేరును తొలగించి సమస్యలు పరిష్కరించాలి.**




**జూన్ 23, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** నేడు సిమ్స్ కార్మికులు సమ్మెలో భాగంగా పద్మావతి హాస్పిటల్ మాస్టర్ పాయింట్ దగ్గర నుండి క్యాజువాలిటీ ముందు ఉన్నటువంటి ఎన్టీఆర్ విగ్రహం వరకు ప్రదర్శనగా నినాదాలు చేస్తూ తమ సమస్యలు పరిష్కరించాలని నిరసన ప్రదర్శన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జి బాలసుబ్రమణ్యం, స్విమ్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే వేణుగోపాల్, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి మాధవ్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జయచంద్ర ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ స్విమ్స్ ఆస్పత్రి ఏర్పాటైనప్పటి నుంచి దాదాపు మూడు దశాబ్దాలుగా స్విమ్స్ లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కారం కావడంలేదని డైరెక్టర్లు మారుతున్న అధికారులు మారుతున్న డాక్టర్లు మారుతున్న కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఎన్నిసార్లు స్విమ్స్ యాజమాన్యానికి వినతులు ఇచ్చిన వారి సమస్య పట్టించుకున్న నాధుడే లేదని అనివార్యంగా తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మె మార్గం ఎంచుకొని సమ్మె నోటీసు ఇచ్చి 14 రోజులు పూర్తయిందని ఈనెల 17వ తేదీన డీసీఎల్ కార్యాలయంలో స్విమ్స్ యాజమాన్యం సిఐటియు నేతలతో సంయుక్తంగా జరిగిన చర్చల్లో భాగంగా వారం రోజులు 24వ తేదీ వరకు గడు ఇవ్వడం జరిగిందని 24వ తేదీ చర్చల్లో యాజమాన్య సమస్యలు పరిష్కరించకుండా విఫలమైతే సమ్మె పాట తప్పదని అన్నారు. స్విమ్స్ కాంట్రాక్ట్ కార్మికులను టిటిడీ లో విలీనం చేసుకున్నప్పుడు శ్రీ లక్ష్మీ శ్రీనివాస మాన్ పవర్ కార్పొరేషన్ చేర్చుకున్నారని అప్పుడు శానిటేషన్ అనే పేరును అధికారులు రాసి టీటీడీకి పంపడంతో శానిటేషన్ విభాగమే లేనప్పుడు ఇది వీరికి ఎట్లా వర్తిస్తుందని వీరికి వర్తించదని టీటీడీ చెబుతుంది. అధికారులు చేసిన తప్పుకు కార్మికులు బలయ్యారు అధికారులు చేసిన తప్పులు అధికారులే సరిదిద్దుకోవాలి శానిటేషన్ అనే పేరును తొలగించాలి రాజుల పని చేసిన కార్మిక గ్రంధాన్ని కార్పోరేషన్లకు తీసుకోవాలి ఒకే చోట ఒకే రకమైన పనులు చేస్తున్న వారిని కొంతమందిని కార్పొరేషన్ తీసుకోవడం కొంతమంది రాశు లు ఓపెన్ చేయించడం సరైన విధానం కాదని రాశిలో ఉన్న వారికి ఎస్ఆర్ఎంపీఎస్‌లో చేర్చుకుని గుర్తింపు కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# యువత పోరు నిరసనకు కలెక్టరేట్ కు బైకులపై బయలుదేరిన వైసీపీ నేతలు.





కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ యువతకు రూ. 3000 ఇవ్వాలని డిమాండ్.

**పోడూరు, జూన్ 23,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అదేశాల మేరకు అధికార టీడీపీ కూటమి పాలనలో చోటుచేసుకుంటున్న అన్యాయాలను నిరసిస్తూ ఎన్నికల మేనిఫెస్టో లో చెప్పిన విధంగా నిరుద్యోగ యువతకు నెలకు రూ. 3000/- తక్షణమే ఇవ్వాలని కోరుతూ సోమవారం భీమవరం కలెక్టరేట్ కు వైసీపీ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున బయలుదేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. ఫీజు రియేంబర్స్ మెంట్ బకాయలు చెల్లించాలని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న యువత పోరు కార్యక్రమం చేపట్టామన్నారు. భీమవరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కార్యక్రమానికి నిర్వహించామన్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథ రాజు ఆధ్వర్యంలో ఆచంట నియోజకవర్గం నుండి భీమవరం జిల్లా కేంద్రానికి బయలుదేరామన్నారు. ఆచంట నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు గొట్టుముక్కల సునీల్ వర్మ,యూత్ జిల్లా ఉపాధ్యక్షుడు తమనంపూడి సూర్య వెంకట గణేష్ రెడ్డి, కార్యకర్తలు, యువజన శ్రేణులు, అభిమానులు, నియోజకవర్గ నాయకులు, పెనుగొండ ఎంపీపీ పోతినీడి వెంకటేశ్వర్లు, రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు, పోడూరు మండల కన్వీనర్లు జక్కంచెట్టి చంటి, పిల్లి నాగన్న, గుబ్బల వీరబ్రహ్మం క్రరీ వేణు బాబు, పలివెల శ్రీను, రత్న కుమార్, గొట్టుముక్కల ఏసురత్నం, దొంగ దుర్గాప్రసాద్, సుబ్రమణ్యం,నాగార్జున తదితరులు పాల్గొని బైక్ ర్యాలీ తో పెద్ద ఎత్తున ఈకార్యక్రమం చేపట్టామన్నారు.

## నారా లోకేశ్ పర్యటనకు పటిష్ట బందోబస్తు

జిల్లా ఎస్పీ తుషార్ డూడి భారీ భద్రత



**బాపట్ల జూన్ 23 (ప్రజాజ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ఇంకొల్లు మండలం గంగవరం రోడ్డులో డాక్టర్ డీవీఆర్ఎస్ సైనిక్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యేందుకు రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రి నారా లోకేశ్ బాపట్ల జిల్లాను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్‌ను జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకొని ఎస్పీ ముందస్తు ప్రణాళికతో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. డ్రోన్ల ద్వారా నిఘా, ట్రాఫిక్ నియంత్రణ, సామాన్య ప్రజలకు అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటూ ఎస్పీ స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి శాంతిభద్రతలు నిర్ధారించారు. పర్యటన ముగింపు తరువాత విధులు సమర్థవంతంగా నిర్వహించిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రధాని 11 ఏళ్ల సుపరిపాలనలో భాగంగాకే.ఎస్.ఎం ప్లాజాలో వృత్తి నిపుణుల సమావేశం.



**పాతపట్నం జూన్ 23 ప్రజాజ్యోతి న్యూస్..** పాతపట్నం నియోజకవర్గం 5 మండలాల బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు, వివిధ సంఘ్ పరివార క్షేత్రాలకు, వృత్తినిపుణులకు తెలియచేయునది ఏమనగా రేపు అనగా మంగళవారం 24-06-2025 న సాయంత్రం 4 గంటలకు జాతీయ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రధాని 11 ఏళ్ల సుపరిపాలన కార్యక్రమం లో భాగంగా వృత్తి నిపుణుల సమావేశం కే.ఎస్.ఎం ప్లాజా కల్యాణ మండపం, పాతపట్నంలో నిర్వహించబడును. ఈ కార్యక్రమం లో డాక్టర్లు, లాయర్లు, వ్యాపార ప్రముఖులు,చార్టెడ్ అకౌంటెంట్స్,ఉపాధ్యాయులు,ఇంజనీర్లు,పారిశ్రామికవేత్తలు, వివిధ సంఘ్ పరివార్ క్షేత్రాలు మొదలగు వారు హాజరవుతున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది, వక్త రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగి కాశీ విశ్వనాధరాజు .ప్రత్యేక అతిధి శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు విచ్చేయుచున్నారు కావున మీరు మీ మీ మండలాల్లో,గ్రామాల్లో ఉన్నటువంటి వృత్తి నిపుణులను గుర్తించి స్థానిక సమావేశమునకు కే.ఎస్.ఎం.ప్లాజా కల్యాణమండపం,పాతపట్నం పంపించవలసినదిగా పాతపట్నం మండల బీజేపీ అధ్యక్షులు పడాల షణ్ముఖరావు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలాన రాఘవరావు తెలియచేయటమైనది..

# వేగంతో వస్తున్న బొలేరా బైకును ఢీ విజయ్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి

**బేతంచెర్ల: జూన్ 23(ప్రజా జ్యోతి)** బేతంచర్ల మండల పరిధిలో ఆర్ఎస్ రంగాపురం గ్రామంలోని ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం ను బొలెరా వాహనం ఢీకొన్న సంఘటనల ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటనల ఒకటి మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. వివరాల మేరకు ఆర్ఎస్ రంగాపురం గ్రామంలోని మద్దిలేటి స్వామి ఆలయ ముఖ ద్వారం వద్ద గ్రామానికి చెందిన గుట్టుపల్లె విజయ్ , తెలుగు మహేష్ లు ద్వివ చక్ర వాహనం పై రహదారిపైకి వస్తుండగా ప్రమాదవశాత్తు బేతంచర్ల వైపు నుంచి డోన్ వైపు వస్తున్న బొలేరా వాహనం ఢీ కొట్టింది ఈ సంఘటనలో తీవ్ర గాయాల పాలైన గుటుపల్లె విజయ్ (25) అక్కడికి అక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాల పాలైన తెలుపు మహేష్ ను మెరుగైన వైద్యం కోసం కర్నూలు కు తరలించారు. మృతుడు విజయ్ కు భార్య పవిత్ర ఉంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కే.సి.తిరుపాలు సోమవారం తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు



చేయడమే కాకుండా సర్కిల్ రోడ్డు పూర్తి చేసి సూచికలు ఏర్పాటు చేసి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు

## కార్యక్రమంలో పాల్గొన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

**జూన్ 23, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ఈ ఏడాదిలో సంక్షేమం, అభివృద్ధి పై సమీక్ష, కూటమి ప్రభుత్వం భవిష్యత్ కార్యాచరణను పై అమరావతిలో ఏర్పాటు చేసిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ సుగుణమ్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి నియోజకవర్గంలో నుంచి ముఖ్యమైన ప్రజా ప్రతినిధితో పాటు అధికార యంత్రాంగం పాల్గొంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఏడాది పాలనలో తీసుకొచ్చిన అభివృద్ధి, సూపర్ సిక్స్ పథకాల అమలు, స్వర్ణాంధ్ర విజన్ 2047ను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సుపరిపాలనలో తొలి




అడుగు కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు, చెప్పిన విషయాలను పూర్తిగా అవగతం చేసుకున్నామన్నారు.

# వైసిపి యువత ఆధ్వర్యంలో యువత పోరు భారీ ర్యాలీ

**బద్వేల్ జూన్ 23 (ప్రజా జ్యోతి న్యూస్)** ఈరోజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా యువత పోరాటానికి పిలుపునిచ్చిన సందర్భంలో, కడపలో వైయస్సార్ సీపీ యువత ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ రవీంద్రనాథ్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి గారి సారథ్యంలో, కడప పార్టీ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు మద్దతుగా కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిపెస్టోలో చెప్పిన విధంగా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన, విద్యా దీవెన కింద ఇవ్వాల్సిన బకాయిలు, మెడికల్ కాలేజ్ లు ప్రైవేటీకరణ పై, నిరుద్యోగ యువతకు రూ. 3,000 భృతి చెల్లించాలని జిల్లా కలెక్టర్ ఆఫీసులో డిఆర్ఓ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ షఫీ, యువజన విభాగ జిల్లా




అధ్యక్షులు ఆదిత్య, జిల్లా వాలంటరీ విభాగ అధ్యక్షులు నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి, జిల్లా విభజన విభాగ నాయకులు పార్టీ నాయకులు కార్యకర్తలు, విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని పోరాటానికి తమ మద్దతు ప్రకటించారు.

## విశ్వ విద్యాలయాలలో కుల వివక్షత సిగ్గుచేటు

అసిస్టెంట్ ప్రొఫెసర్ పై కుల వివక్షత చూపిన ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేసి అట్రాసిటీ కేసు పెట్టాలి.

**జూన్ 23, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** మేధావులకు నిలయాలు గా ఉండాల్సిన విశ్వవిద్యాలయాలలో కుల వివక్షత చోటు చేసుకోవడం అది కూడా ప్రొఫెసర్ స్థాయిలో ఉన్న వారికీ జరగడం ఆందోళనకరం అని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి లు అక్బర్,భగత్ రవి లు ప్రకటన లో తెలిపారు. శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ కళాశాల లోని డైరీ టెక్నాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ రవి వర్మ పై కుల వివక్షత చూపడం మానవతావాదులంతా తీవ్రంగా ఖండించాలని వారు అన్నారు. హెచ్.సి. యు, పూణే ఐఐటీ, ఎస్.వి.యు లో దళిత ప్రొఫెసర్ పై దాడి విశ్వ విద్యాలయలలో పెద్ద ఎత్తున కుల వివక్షత పెట్రేగిపోవడం దుర్మార్గమైన విషయం అని అన్నారు. కుల వివక్షత పై అధికార యంత్రాంగం కూడ తీవ్రంగా పరిగణించక పోవడం వల్ల ఇలాంటి ఘటనలు వస్తున్నాయి అని వారు అన్నారు. వెటర్నరీ ప్రిన్సిపాల్ ను తక్షణమే తొలిగించి, అట్రాసిటీ కేసు పెట్టి ఇలాంటి వివక్షత ను శాశ్వతంగా రూపుమాపాలని వారు డిమాండ్ చేశారు. ఒక పక్కన కులం, మతం వద్దని మానవత్వం పేరుతో విద్యాలయాలలో రిజిస్ట్రేషన్ చేసుకొని మానవత్వం ను చాటుతు విరసిల్లుతున్నాయి అని, మరో పక్క ఇలాంటి కుల వివక్షత కొనసాగుతున్న పరిస్థితి నెలకొంది అని తక్షణమే ఇలాంటి ఘటనలు ను తీవ్రంగా రూపుమాపాలని వారు డిమాండ్ చేశారు.

## జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జేశాప్) జిల్లా కమిటీ ఎన్నిక

జేశాప్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎంపికైన విజయ్, భార్గవ్.





**ప్రజా జ్యోతి తుగ్గలి** జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జేశాప్) జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా తుగ్గలి మండల పాత్రికేయులు విజయ్ (వార్త),భార్గవ్ (ఉదయం న్యూస్) ఎంపికయ్యారు.ఆదివారం రోజున కర్నూలులోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ కర్నూలు జిల్లా మహాసభలను నిర్వహించారు.జేశాప్ ఉమ్మడి జిల్లాల మహాసభలకు ముఖ్య అతిథులుగా జేశాప్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మరియు కర్నూలు జిల్లా ఇన్చార్జ్ రమణా రెడ్డి,జేశాప్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ వెంకట రెడ్డి,జేశాప్ స్టేట్ జనరల్ సెక్రెటరీ విజయ్ కుమార్ లు ముఖ్య అతిథులుగా హాజరై జేశాప్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా విజయ్,భార్గవ్ లను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా జేశాప్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎంపిక కాబడిన విజయ్,భార్గవ్ లు మాట్లాడుతూ జేశాప్ అసోసియేషన్ అభివృద్ధి కొరకు తమ వంతు కృషి చేస్తామని వారు తెలియజేశారు.తమపై నమ్మకం ఉంచి తమను ఎంపిక చేసినందుకు జేశాప్ రాష్ట్ర నాయకులకు,జిల్లా కమిటీ సభ్యులకు వారు ఒక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేశాప్ రాష్ట్ర కమిటీ సభ్యులు మోహన్,జిల్లా అధ్యక్షులు చిరంజీవి,రాష్ట్ర మరియు జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తుగ్గలి బిజెపి ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ కి ఘన నివాళి



**ప్రజా జ్యోతి తుగ్గలి** డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ గారి తుగ్గలి బిజెపి ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించడం జరిగింది జన సంగ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ గారి 73వ వర్ధంతి సందర్భంగా తుగ్గలి మండల కేంద్రంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేయడం జరిగింది ఈ సందర్భంగా తుగ్గలి బిజెపి సీనియర్ నాయకుడు లక్ష్మణ స్వామి నాయుడు, మండల అధ్యక్షులు లక్ష్మన్న మాట్లాడుతూ సమైక్య స్ఫూర్తి ప్రదాత ఆర్టికల్ 370 రద్దుకు వారి అంశం ప్రధాన కారణమని నిజమైన దేశభక్తులకి ఇవే మా ఘన నివాళులు అని అన్నారు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఆర్కే సురేంద్ర ,బిజెపి మాజీ జిల్లా కార్యదర్శి కే నాగేంద్ర బిజెపి నాయకులు రంగయ్య ,దేవేంద్ర, బాలు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల ఫీజు పోరు ఆందోళనకు తరలి వెళ్లిన తుగ్గలి వైసిపి నేతలు



**ప్రజా జ్యోతి తుగ్గలి** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన ఇంతవరకు విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ఆధ్వర్యంలో తుగ్గలి మండలానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు సోమవారం కర్నూల్ కలెక్టరేట్ వద్ద జరిగిన ఫీజు పోరు దీక్షలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

## బాపట్లలో సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా




**బాపట్ల జూన్ 23 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న ఇంజినీరింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు సోమవారం బాపట్ల కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో యూనియన్ జిల్లా కన్వీనర్ వీరస్వామి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల పట్ల తీవ్రంగా పక్షపాత వైఖరిని ప్రదర్శించుతోందని ఆరోపించారు. కార్మికులకు ఏ ఒక్క సంక్షేమ పథకమైనా అమలు కావడం లేదని, తక్కువ వేతనాలతో 12,000 వేల నుండి 15,000 వేల రూపాయలు మధ్య గడుపుతున్న ఈ వర్గానికి జీవో నెం. 36 ప్రకారం వేతనాలు పెంచి, పూర్తి స్థాయి పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.తర్వాత మునిసిపల్ ఇంజినీరింగ్ కార్మికుల ప్రతినిధులు కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ సెల్‌ను కలసి డిఆర్‌ఓకు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. మజుందార్, మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల యూనియన్ నేతలు కే. శరత్, కోటేశ్వరరావు, ప్రమీల, మురళి, రత్నం, అంకారావు తదితరులు పాల్గొన్నారు

# డయేరియా రహిత సమాజాన్ని సాధించుటకు కృషి చేయాలి

## జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు.




**శ్రీకాకుళం,జూన్, 23ప్రజా జ్యోతి న్యూస్** డయేరియా రహిత సమాజాన్ని సాధించుటకు కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు తెలిపారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో స్టాప్ డయేరియా గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16 నుండి జూలై 31వరకు ఇంప్లిమెంటేషన్ పేజ్-2లో భాగంగా డయేరియా నివారణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. అనిత మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యాధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీచేశామన్నారు. ముఖ్యంగా ఐదు ఏళ్లలోపు చిన్నారులలో అతిసారవ్యాధి ప్రబలకుండా, తగుజాగ్రత్తలు తీసుకోవాలని, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, జింక్ ట్యాబ్లెట్లు ప్రతీ ఇంటికి పంపిణీ చేసినట్లు వివరించారు. పంచాయితీరాజ్ శాఖ సమన్వయంతో నీటి నాణ్యత పరీక్షలు చేయుట, ట్యాంకుల శుభ్రత, క్లోరినేషన్ చేపట్టడమైనదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఇమ్యునైజేషన్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలక్టర్ డి.పద్మావతి, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి భారతి సౌజన్య, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ వేణుగోపాల్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా? రామ్సు పాల్గొన్నారు.

## జూలై 1వ తేదీన నిర్వహించే ఎంజీఆర్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ఉచిత రక్త దాన, వైద్య శిబిరాల పోస్టర్ల విడుదల..



**పాతపట్నం జూన్ 23 ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం, ఉచిత వైద్య శిబిరం మరియు ఉచిత కంటి వైద్య శిబిరంను జూలై 1వ తేదీన పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో గల పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించబడుతుందని మండల అధ్యక్షులు పైల బాబ్జి,పట్టణ అధ్యక్షుడు సైలాడ సతీష్ తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్ ను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులు జీవో నెం, 5కి వ్యతిరేకంగా నిరసన




**బద్వేల్, జూన్ 23 : (ప్రజా జ్యోతి న్యూస్)** జీవో నెంబర్ 5కి వ్యతిరేకంగా బద్వేల్ ఆర్డీవో కార్యాలయం నుండి మున్సిపాలిటీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి మున్సిపల్ కార్యాలయం ఎదుట సోమవారం ఉదయం సచివాలయ ఉద్యోగులు భారీగా నిరసన వ్యక్తం చేశారు ' జీవో నెంబర్ 5ను సవరించి, సర్వీస్ రూల్స్, ప్రమోషన్ ఛానల్, నేషనల్ ఇంక్రిమెంట్స్, మంజూరు చేయాలని, అలాగే రేషన్ లైజేషన్, మరియు మిగులు సిబ్బందిపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని, అలాగే సొంత మండలంలో సొంత మున్సిపాలిటీలలో నే బదిలీలకు అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 5 వల్ల గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు నష్టం వాటిల్లేగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైసిపి రాష్ట్ర యువజన కార్యదర్శి బదిరెడ్డి గోవింద్ ఆధ్వర్యంలో యువత పోరుకు బయలుదేరిన పార్టీ శ్రేణులు



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం మాజీ ముఖ్యమంత్రి ,వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాలతో నియోజకవర్గ వైసిపి కో ఆర్డినేటర్ ముద్రగడ గిరి పిలుపు మేరకు కాకినాడ కలెక్టరేట్ వద్ద ఈ రోజు చేపట్టనున్న యువత పోరు నిరసన ర్యాలీకి రాష్ట్ర వైసిపి యువజన కార్యదర్శి, నగర పంచాయతీ కౌన్సిలర్ బదిరెడ్డి సతీష్ గోవింద్ బాబు ఆద్వర్యంలో పార్టీ శ్రేణులు కాకినాడ తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. నెలకు రూ.3000 చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని కూటమి ప్రభుత్వం యువతకు హామీ ఇచ్చిందని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాల భర్తీ చేపడతామని తెలిపి ఏడాది పాలన పూర్తయినా సరే హామీలు అమలు చేయకపోవడంపై రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కాకినాడలో కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టనున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు జువ్విన వీర్రాజు జువ్విన వీర్రాఘవమ్మ, శిడగం రాజేశ్వరరావు ఈపి రాము ఎద్దు పతివాడ జగదీశ్వరరావు శేశెట్టి శ్రీను, లోగీసు శేఖర్, మామిడాల బాబ్జి,బాదం సురేష్ భీశెట్టి రాజా, దత్తి రాజా జువ్విన శివ, గోనుపూడి కొండబాబు కసిరెడ్డి రామకృష్ణ, పోతల ముత్యాల రాజు ,అల్లం ఆదినారాయణ పట్టా సుబ్బారావు మరియు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, అభిమానులు ,నాయకులు పాల్గొన్నారు

# మండల వ్యవసాయ శాఖ ఏ. ఓ గా బి.బాబ్జీ



**జి సిగడాం ,ప్రజా జ్యోతి న్యూస్ :** జి సిగడాం మండల వ్యవసాయ శాఖ అధికారిగా సోమవారం నాడు ఏ.ఓ బెండి బాబ్జీ నూతనంగా భాద్యతలు చేపట్టారు. ఈయన గతంలో పొందూరు ఏ.ఓగా విధులు నిర్వహించి జి సిగడాం కు బదిలీ అయ్యారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సోమవారం నాడు జి సిగడాం మండల ఏ. ఓ గా భాద్యతలు స్వీకరించారు..ఈయనకు వ్యవసాయ శాఖ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రభుత్వం రైతులకు సబ్సిడీ పై అందించే విత్తనాలు అందుబాటు లో ఉన్నాయన్నారు.ప్రభుత్వం అందిస్తున్న విత్తనాలను వినియోగించుకుని రైతులు అధిక దిగుబడులు సాధించాలని కోరారు. వీటితో పాటు మంగళవారం నాడు వాంగ్రంగి,ఆనంద పురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బీజేపీ నివాళి



**బాపట్ల జూన్ 23 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకొని బీజేపీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. పట్టణ బీజేపీ అధ్యక్షుడు బ్రహ్మాండం బాల నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొని ఆయన చిత్రపటానికి సోమవారం పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా బాలనారాయణ మాట్లాడుతూ స్వతంత్ర భారత తొలి మంత్రిగా పనిచేసిన డా. ముఖర్జీ ఆర్టికల్ 370 కు వ్యతిరేకంగా తన పదవికి రాజీనామా చేసి, జమ్మూ కాశ్మీర్ పూర్తిగా భారతదేశంలో విలీనమవాలని పోరాటం చేశారు. ఆ పోరాటంలో భాగంగానే ఆయన కాశ్మీర్‌లో హత్య చేయబడ్డారని, ఆయన మరణం ఇప్పటికీ మిస్టరీగానే మిగిలిందని అన్నారు.కాలక్రమంలో జనసంఘ్ భారతీయ జనతా పార్టీగా అభివృద్ధి చెందిందని, మోదీ నేతృత్వంలోని ప్రస్తుత ప్రభుత్వం ఆర్టికల్ 370 రద్దు చేయడం ద్వారా డా. ముఖర్జీ ఆశయాలకు న్యాయం చేసిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షుడు మామిడి రమేష్ కుమార్, తిలక్, శ్రీనివాసులు, శ్రీనివాస రాజు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు కుక్కిరిగడ్డ శ్రీనివాసరాజు. పేరిరెడ్డి, అడపాల శ్రీరామయ్య, ప్రసాద్, రత్తయ్య, సూరిబాబు, కృష్ణ ప్రసాద్, రజని తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన ఉద్యోగులకు ఘన సన్మానం కొత్త అధికారులకు స్వాగతం




**బాపట్ల జూన్ 23 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పరిపాలన అధికారి కె. లావణ్య మరియు సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వర్ నాయక్ బదిలీ అయిన సందర్భంగా సోమవారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కె. లావణ్య కాకుమాను మండలానికి, నాగేశ్వర్ నాయక్ భట్టిప్రోలు మండలానికి బదిలీ అయ్యారు. వారి సేవలను కొనియాడుతూ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన పరిపాలన అధికారి తుళ్ళూరు నుంచి బదిలీపై వచ్చిన చక్రధరరావు, సీనియర్ అసిస్టెంట్ దిలీప్ వర్మ రాజును సత్కరిస్తూ స్వాగతం పలికారు. ఎంపీడీవో బి. బాబురావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపిపి చిన్నపోతుల హరిబాబు, ముక్కామల సాంబశివరావు, పంచాయతీ రాజ్ ఎఈ మోహనరావు, ఇతర అధికారులు, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిరసన కార్యక్రమం తెలియజేసిన గ్రామ సహాయ సర్వేయర్లు




**ప్రజా జ్యోతి జూన్ 23 (బూర్జ)** మండలంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద రాష్ట్ర గ్రామ సహాయ సర్వేయర్లు పిలుపుమేరకు గ్రామ సర్వేయర్లు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగ జీవో నెంబర్.5 సవరణ చేయాలని, సొంత మండలాలలో బదిలీలకు అవకాశం కల్పించాలని, అసిస్టెంట్ స్థాయి ఉద్యోగులకు ఉద్యోగుల స్థాయి నిబంధనల, విధులు సమస్యలు, టెక్నికల్, పే స్కేల్, రేషనలైజేషన్, ప్రమోషన్ లేకుండా బదిలీల అని గ్రామ సర్వేయర్లు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వి .ఎస్ .ఎస్ .ఏపీ మండల ప్రెసిడెంట్ కే వెంకట్రావు ,జి హేమంత్ కుమార్, పి శంకర్ , టి .క్రాంతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ ను సన్మానించిన రేషన్ షాప్ డీలర్లు



**ప్రజా జ్యోతి తుగ్గలి** ఇటీవల తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్. రవి ను, డిప్యూటీ తహసిల్దార్ బాధ్యతలు స్వీకరించిన సుదర్శనం ను, సీనియర్ అసిస్టెంట్ గా బాధ్యతలు స్వీకరించిన సుధాకర్ రెడ్డి లను సోమవారము మండలంలోని ప్రభుత్వ రేషన్ షాప్ డీలర్లు శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రవి మాట్లాడుతూ రేషన్ షాప్ డీలర్లు ప్రభుత్వం సరఫరా చేసే బియ్యాన్ని ప్రజలకు సరైన టైంలో పంపిణీ చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలర్ల అసోసియేషన్ అధ్యక్షులు పగిడిరాయి సుంకన్న, ఉపాధ్యక్షులు గౌరన్న ,మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, డీలర్లు బోల్లవానిపల్లి రామచంద్రారెడ్డి, అమీనాబాద్ పురుషోత్తం చౌదరి, మామల్లకుంట తిమ్మప్ప, గౌరన్న, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికల సిద్ధం చేసిన ఎమ్మెల్యే సత్యప్రభ





ఏడాది సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ప్రతిపాదించిన ఎమ్మెల్యే సత్యప్రభ

**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు నియోజకవర్గం రాష్ట్ర రాజధాని అమరావతిలో సచివాలయం వద్ద సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఏడాది సుపరిపాలన తొలి అడుగు పేరిట స్వర్ణాంధ్ర విజన్ 2047 సాధనలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఏడాది సుపరిపాలన తొలి అడుగు పేరిట నిర్వహించిన ఈ సదస్సులో రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో 15% గ్రోత్ టార్గెట్ లక్ష్యంగా ఎన్డిఏ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ పై నియోజకవర్గాల శాసనసభ్యులు మరియు సివిఏపి టీమ్ ప్రత్యేక అధికారులు ఈ అవగాహన సదస్సుకు హాజరవడం జరిగింది.అందులో భాగంగా ప్రత్తిపాడు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే సత్యప్రభ, నియోజవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సీవీఏపీ టీం సభ్యులు ఈ సదస్సులో పాల్గొన్నారు. సివిఏపి టీమ్ సభ్యుల ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం చేయబోయే భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేశారు.ఈ సదస్సు వేదికగా నియోజకవర్గ అభివృద్ధి కోసం 2025 -26 నాటికి 1900 హెక్టార్లలో ఆయిల్ ఫామ్ తోటలు అభివృద్ధి చేయాలని, తద్వారా 35 వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధించాలని ప్రణాళిక సిద్ధం చేశారు.ప్రత్తిపాడు నియోజకవర్గాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని ప్రణాళికలను సిద్ధం చేశారు.ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం,ఆంధ్రా అరుణాచలం ,ఆంధ్రా శబరిమలై,ఏలేరు జలాశయం, ఎర్రవరంలో ఇటీవల కనుగొన్న గౌతమ బుద్ధుని ఆనవాళ్లు, దారపల్లి, తోటపల్లి, వేలంగి, ఎరుకం పాలెం వాటర్ ఫాల్స్ ను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని ప్రణాళికలు సిద్ధం చేసినట్లుగా ఈ కమిటీ తెలిపింది .ఏలేరు రిజర్వాయర్లో బనానా బోట్స్, రోప్ వే వంటివి అభివృద్ధి చేయడం ద్వారా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయొచ్చని ఈ కమిటీ సభ్యులు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సన్మోహన్,జాయింట్ కలెక్టర్ రాహుల్ మేనన్,రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ పైల సాంబశివరావు,రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మూది నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## డా"శ్యాంప్రసాద్ ముఖర్జీ కి ఘన నివాళి అర్పించిన బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు..



**పాతపట్నం జూన్ 23, ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం మండలం లో బూత్ నెంబర్ 37లో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ కార్యక్రమం మండల అధ్యక్షులు పడాల షణ్ముఖరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమం లో శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు హాజరయ్యారు. ఆయనతో పాటు బీజేపీ నాయకులు బడియాల బాబురావు, దుర్గాప్రసాద్ ,తాడేలాభూపతి, గోపాలస్వా,కృష్ణారావు భాస్కరరావు ,శ్రీధర్, సత్యన్నారాయణ ,కార్యకర్తలు పాల్గున్నారు.

## మండల వ్యవసాయ శాఖ ఏ. ఓ గా మొజ్జాడ శ్రీనివాస బాబు




**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండల వ్యవసాయ శాఖ అధికారిగా సోమవారం నాడు ఏ.ఓ మొజ్జాడ శ్రీనివాస బాబు నూతనంగా భాద్యతలు చేపట్టారు. గతంలో పొందూరు ఏ.ఓగా పనిచేసిన బి బాబ్జీ జి సిగడాం కు బదిలీ అయ్యారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు శ్రీనివాస బాబు నూతన ఏ.ఓ గా భాద్యతలు స్వీకరించారు. ఈయన గతంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగి పుట్టు మండలంలో ఏ.ఓ గా విధులు నిర్వహిం చారు.ఈయనకు వ్యవసాయ శాఖ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రభుత్వం రైతులకు సబ్సిడీ పై అందించే విత్తనాలు అందుబాటు లో ఉన్నాయన్నారు.ప్రభుత్వం అందిస్తున్న విత్తనాలను వినియోగించుకుని రైతులు అధిక దిగుబడులు సాధించాలని కోరారు. వీటితో పాటు మంగళవారం నాడు కింతలి , అచ్చిపోలవలస గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన







**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్:** పొందూరు మండల కేంద్రంలో శ్రీ సత్యసాయి సేవా మందిరంలో విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో సేవా సమితి కన్వీనర్ దున్న రాధాకృష్ణ పర్యవేక్షణ లో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో అన్ని కంటి వ్యాధులకు ఉచితంగా కంటి పరీక్షలు చేశారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి ,అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు , మరికొందరిని ఆపరేషన్ కొరకు ఆసుపత్రికి రిఫర్ చేశారు.పట్టణ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు తరలివచ్చి నేత్ర పరీక్షలు చేయించుకున్నారు. 123 మంది కంటి పరీక్షలు చెయించుకోగా 68 మందిని ఉచిత కంటి ఆపరేషన్ కొరకు బస్సు లో తీసుకెళ్లారు. ఆపరేషన్ అయిన వెంటనే మరలా సత్యసాయి మందిరం వద్దకు చేరుస్తారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి స్టాఫ్ బి సత్యవతి , ఎన్ అప్పల రాజు క్యాంపు మేనేజర్, ఎం సాయి కుమార్ క్యాంపు కో ఆర్డినేటర్, డాక్టర్ ఎం రామచంద్ర రావు ప్రభుత్వ ఆప్త లానిక్ ఆఫీసర్ ,సత్యసాయి సేవా సమితి కన్వీనర్ దున్నా రాధాకృష్ణ , సేవా సమితి సభ్యులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్..

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రభుత్వ అభివృద్ధి,
సంక్షేమం రెండు కళ్లుగా సాగిస్తున్న పాలన..
ప్రజల జీవితాలలో గుణాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం..
94 శాతం స్ట్రైక్ రేట్ ..164 అవుట్ ఆఫ్ 175.
ప్రజలు రికార్డులు బద్దలు కొట్టారు. చరిత్రను తిరగరాసారు. ఇది ప్రజా విజయం..



**పాతపట్నం జూన్ 23 ప్రజా జ్యోతి న్యూస్** అమరావతి, వెలగపూడి సచివాలయం, ప్రాంగణంలో సోమవారం నాడు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న పాతపట్నం నియోజవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు..

## కొంతకాలంగా మూతబడి ఉన్న భీమవరం పి.హెచ్.సి బ్లాక్ పబ్లిక్ హెల్త్ సెంటర్ భవనం




**అనంతగిరి జూన్. 23 ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్** శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. గుమ్మ కోట గ్రామపంచాయతీ పరిధి భీమవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు సంబంధించి బ్లాక్ పబ్లిక్ హెల్త్ సెంటర్ భవనం గత కొంతకాలంగా ఎటువంటి ఉపయోగము లేకుండా మూతబడి ఉందని.మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి భీమరాజు సోమవారం నాడు ప్రజా జ్యోతి దినపత్రికకు వివరాలు అందించారు. గుమ్మ కోట. గరుగుబిల్లి. బింపోలు. రొంపల్లి వై.యస్సార్ పురం . ఎన్. ఆర్.పురం తదితర గ్రామాల ప్రజల ఆరోగ్య అవసరాల నిమిత్తం 15.వ ఆర్థిక సంఘం నిధులు 50. లక్షల రూపాయలు ఖర్చుపెట్టి బ్లాక్ పబ్లిక్ హెల్త్ సెంటర్ భవనం నిర్మిస్తే నేటికీ హెల్త్ సెంటర్ భవనం తెరవకుండ తాళాలు వేసి అధికారులు ఉంచడం ఎంతవరకు సమంజసం అని భీమరాజు ప్రశ్నించారు. ప్రజలవైద్య అవసరాలు కోసమా.లేక ఇతర అవసరాల కోసమా. ఎందుకోసం ఈ భవన నిర్మాణం.నేనుగత రెండు సంవత్సరాలుగా భవనము యొక్క పూర్వపరాలు గమనిస్తున్నానని.నేటికీ భవనం ఉపయోగంలోకి రాలేదని కారణం తెలియజేస్తే మంచిదనికార్యదర్శి అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# నిరుద్యోగ గళానికి బాపట్ల వేదిక వైసీపీ ఆధ్వర్యంలో యువత పోరు





**బాపట్ల జూన్ 23 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** విద్యార్థులకు వసతి దీవెన, విద్యా దీవెన, నిరుద్యోగ భృతి, ఉద్యోగ అవకాశాల వంటి అంశాల్లో ప్రస్తుత ప్రభుత్వ విధానాలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ యువత పోరు కార్యక్రమం బాపట్లలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి, మాజీ మంత్రి మేరుగ నాగర్జున రేపల్లె వైసిపి సమన్వయకర్త ఈ ఊరి గణేష్ పాల్గొని, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఉద్యోగ కల్పన, పథకాల అమలులో పారదర్శకత అవసరమని, ప్రభుత్వం ఎన్నికల హామీల అమలుపై దృష్టి పెట్టాలన్న అభిప్రాయాలు ,వ్యక్తమయ్యాయి .కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్సీపీ యువజన విభాగం రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు మేరుగా నాగ్ చంద్ కొక్కిల గడ్డ చెంచయ్య కాగిత సుధీర్ బాబు జోగి రాజా నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యువత సమస్యలపై నిరంతరంగా వేదికల ద్వారా చర్చ జరగాలని, బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా ప్రజల తరపున కట్టుబాటుతో ముందడుగు వేస్తామని నాయకులు తెలిపారు అంతకుముందు జరిగిన జనసమావేశాల్లో రైతు సమస్యలు, ముఖ్యంగా పొగాకు పంట ధరలపై చర్చ జరగడం, తదుపరి ప్రభుత్వం స్పందించడంపై కూడా ఈ సందర్భంగా ప్రస్తావన జరిగింది.అనంతరం ఒక వినతి పత్రాన్ని ర్యాలీతో వెళ్లి కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్ కి సమర్పించారు. ప్రభుత్వానికి హామీల అమలులో బాధ్యతాయుతంగా యువతకు ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ను మర్యాదపూర్వక కలిసిన... శాప్ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 23** విజయవాడలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫీసు నందు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవి నాయుడుని, మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి. అనంతరం చైర్మన్ ను సాలువ కప్పి పుష్పగుచ్చం అందజేశారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com